



# విజయభాను





విశాఖపట్నం, శుక్రవారం 22-11-2019 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 64 పేజీలు : 8 వెల : 1 రూపాయి



## మత్సకారుల సమస్యల పట్ల
# ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది



అమలాపురం: ప్రభుత్వం ఏర్పడిన 5 నెలల కాలంలోనే 80 శాతం హామీలు నెరవేర్చి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ మత్సకార దినోత్సవం సందర్బంగా ముమ్మిడివరం నియోజకవర్గంలోని కొమానపల్లి గ్రామంలో శాసనసభ సభ్యులు పొన్నాడ సతీష్ కుమార్ ఆధ్యక్షతన వై.ఎస్.ఆర మత్సకార భరోసా కార్యక్రమంను జగన్ ప్రారంభించారు. ఏ సందర్బంగా జగన్ మాట్లాడుతూ 2018 పాదయాత్రల సందర్బంగా జి.ఎస్.పి.సి కార్యకలాపాల వల్ల నష్టపోయిన మత్సకార కుటుంబాలను ఆదుకుంటామని ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరపున వేట సమయంలో నష్టపోయిన మత్సకారులకు ఈ రోజు సుమారు రూ.78.24 కోట్ల నష్ట పరిహారాన్ని మత్సకార కుటుంబాల భ్యాంక్ ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందన్నారు.

978 కిలోమీటర్ల తీర ప్రాంతమున్న మత్సకారులు మరో ప్రాంతానికి తరలి వెళ్ళి పోవడం దురదృష్టకరం అన్నారు. వేట నిషేద కాలంలో మత్సకారుకు గత ప్రభుత్వం అరకొర నిధులు ఇచ్చిందని, తాము అధికారంలోకి వచ్చిన 5 నెలలోనే నష్ట పరిహారాన్ని 4 వేల నుండి 10 వేలకు పెంచి మాట నిలబెట్టుకున్నామని

తరువాయి 2లో..

## అందుకే లూలూ సంస్థకు భూములు రద్దు చేశాం

అమరావతి : యూఏఈకి చెందిన లూలూ గ్రూప్ సంస్థ ఎప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టమని చెప్పిందనే వార్తాల్లో ఏలాంటి వాస్తవం లేదని పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి కొట్టిపారేశారు. ఈ విషయంపై తమకు ఎలాంటి సమాచారం అందలేదని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో మంత్రి మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వం ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు లూలూ గ్రూప్ సంస్థకు విశాఖపట్నంలో 13.83 ఎకరాల భూమి కేటాయించిందని పేర్కొన్నారు. లూలూ సంస్థ సింగిల్ బీడ్ వేసినా.. అది నిబంధనలకు విరుద్ధం అని తెలిసినా..

తరువాయి 2లో..



## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



భీమునిపట్నం: ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల దినోత్సవం సందర్బంగా భీమిలి మండలం మంగ మారి పేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మత్స్యకారుల దినోత్సవంలో భాగంగా గురువారం మత్స్యకారులు బారి బైక్ ర్యాలీ నిర్వహించారు. మహిళలు కలసాలతో గంగమ్మ తల్లికి గంగ హారతి, మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి.శ్రీనివాసరావు (అవంతి) హాజరయ్యారు. అలాగే మంత్రివర్యులు మహిళలతో కలిసి కలసాలతో గంగమ్మ తల్లికి గంగ హారతి ఇచ్చారు. ప్రతి మత్స్యకారుడికి ప్రభుత్వం సబ్సిడీ మీద ఇస్తున్న డీజిల్ ను స్మార్ట్ కార్డు ద్వారా పొందే విధంగా. వై.యస్.ఆర్ మత్స్యకార బరోస పధకంపై విశాఖ జిల్లాకు వచ్చిన రూ.14,70,0000 లు చెక్కును పంపిణి అనడజేసారు. అలాగే రూ.5 లక్షలతో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ ను శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి అవంతి శ్రీనివాస రావు మాట్లాడుతూ మన భారత దేశానికీ రక్షణగా సైనికులు ఏ విధంగా విదులు నిర్వహిస్తున్నారో, అలాగే మన దేశానికి సముద్ర తీర ప్రాంతం చాల పెద్దది కనుక మత్స్యకారులు తన వృత్తిన చేస్తూ తీర ప్రాంతంలో సైనికులగా దేశాన్ని కాపాడుతున్నారని . ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహనరెడ్డి నాయకత్వంలో

తరువాయి 2లో..

## మహిళలకు రక్షణ మహిళా మిత్ర..

### - హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత



విజయవాడ : ఆధునిక టెక్నాలజీ ద్వారా అభివృద్ధి ఎంత జరుగుతుందో మోసాలు సైతం అదేవిధంగా పెరిగిపోతున్నాయని హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత పేర్కొన్నారు. టెక్నాలజీని తమ పిల్లలు ఎలా ఉపయోగిస్తున్నారో తల్లిదండ్రులు ఓ కంట కనిపెడుతూ ఉండాలని ఆమె సూచించారు. గురువారం విజయవాడలో మహిత ప్లాన్ ఇండియా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళలపై సైబర్ నేరాలు, తీసుకోవాల్సిన చర్యలుపై రాష్ట్ర స్థాయి సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి సుచరిత, రాష్ట్ర డీజీపీ గౌతమ్ సవాంగ్, మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలపై సైబర్ నేరాలు పుస్తకాన్ని హోంశాఖ మంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..టెక్నాలజీ పెరిగిపోవడంతో మోసాలు చేసే వారి బారిన పడి మహిళలు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మోసగాళ్లు రకరకాల వీడియోలు తీసి పిల్లలను బెదిరిస్తున్నారని, బ్యాంకు అకౌంట్ల ద్వారా మాయ చేస్తున్నారన్నారు. మహిళా మిత్ర ద్వారా మహిళలకు రక్షణ ఏర్పడుతుందని, ఒక ఫోన్‌కాల్ చేసి వారి సమస్యలను పరిష్కరించే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. టెక్నాలజీని మంచికి ఉపయోగించేలా తల్లిదండ్రులు పిల్లలకు నేర్పించాలని హితవు పలికారు.

**మహిళల సమస్యలపై పూర్తిగా సహకరిస్తాం**

మహిళలపై జరిగే నేరాలు అదుపు చేసేందుకు అనేక చట్టాలు వచ్చినప్పటికీ మహిళలపై అత్యాచారాలు ఆగడం లేదని డీజీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. మహిళా మిత్ర కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించబోతున్నట్లు ఆయన తెలిపారు. సైబర్ మిత్ర వల్ల ఏ మహిళ న్యాయం కోసం పోలీస్ స్టేషన్ వరకు రానవసరం లేదని స్పష్టం చేశారు. మహిళల సమస్యలపై పూర్తిగా సహకరిస్తామని, స్పందన కార్యక్రమం ద్వారా 52 శాతం మంది మహిళలు ధైర్యంగా తమకు జరుగుతున్న అన్యాయాల గురించి పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేస్తున్నారని పేర్కొన్నారు.

వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ.. టెక్నాలజీకి మంచి, చెడు రెండు వైపులా పదును ఉంటుందని, దురదృష్టవశాత్తు ఎక్కువ నేరపూరితవైపే టెక్నాలజీ వాడకం

తరువాయి 2లో..

## శ్రీశైలం డ్యాంకు ఎలాంటి ముప్పులేదు

*నీటి పారుదల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్*

అమరావతి : శ్రీశైలం ప్రాజెక్టుకు, డ్యాం భద్రతకు ఎలాంటి ముప్పులేదని నీటి పారుదల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ అంశంపై గురువారం అధికారులతో మాట్లాడిన మంత్రి అనంతరం వారి నుంచి నివేదికలు తెప్పించుకున్నారు. ఈ సందర్భంగా డ్యాం భద్రతకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రాజెక్టుల నిర్వహణపై నిర్లక్ష్యం అంటూ

తరువాయి 2లో..




## ప్రపంచంలో రాణించాలంటే ఆంగ్లం అవసరం

**అన్యాక్రాంతమైన ఎస్సీ ఎస్టీల భూములను తిరిగి ఇప్పించాలి**

**ఇంగ్లీష్ మీడియం ముఖ్యమంత్రి జగన్ సాహసోపేత నిర్ణయం**

**బడుగు బలహీన వర్గాలకు ఇంగ్లీష్ మీడియం ఎంతో మేలు చేస్తుంది**

**ఎస్సీ ఎస్టీల స్మశానాలకు భూమి కేటాయించాలి**

**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ**



విశాఖపట్నం: ప్రపంచ స్థాయిలో ఎదగాలంటే ఆంగ్ల మాధ్యమం అవసరమని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ పేర్కొన్నారు. గురువారం సర్క్యూట్ హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ కమిషన్ ఇప్పటి వరకు 14 వేల వినతులను స్వీకరించగా వాటిలో 12 వేలు పరిష్కరించామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అత్యాచారాలపై తక్షణం స్పందిస్తున్నా మని, బాధితులకు వేగంగా న్యాయం అందేలా చూస్తున్నట్లు చెప్పారు. కుల వివక్షతను కూకటివేళ్ళతో పెకలించి వేసేందుకు అన్ని చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. 13 జిల్లాలలో సమీక్షలు నిర్వహించామని ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన నిధుల ఖర్చును, వసతిగృహాల నివేదికలను పరిశీలించాము అన్నారు. ఎస్సీ ఎస్టీలకు కొన్ని గ్రామాలలో స్మశాన భూమి లేదని ప్రభుత్వం ఆయా గ్రామాలకు స్మశాన భూమిని కేటాయించ వలసిందిగా నివేదికలు పంపినట్లు తెలిపారు. ఎస్సీ ఎస్ టి లవారంతా వ్యవసాయ ప్రాధాన్యతగా జీవనం సాగిస్తున్నందున ప్రభుత్వ రుణంతో భూములను కొనుగోలు చేసి ఇవ్వాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలకు చెందిన 14 లక్షల ఎకరాలు ప్రభుత్వం మంజూరు చేసిన భూములు ఉండేవని వాటిలో 9 లక్షల ఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యాయన్నారు. ఆంధ్రప్రదేశ్లో మూడు లక్షల ఎకరాలు మాత్రమే మిగిలాయన్నారు. అన్యాక్రాంతమైన వాటిని

తరువాయి 2లో..

## జాతీయ స్థాయిలో పోటీలకు గురుకుల పాఠశాల విద్యార్థి




నర్సీపట్నం : ధిన ధినము నర్సీపట్నం లోని పెదబొడ్డేపల్లి ప్రాంతంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు పాఠశాల కీర్తిని పెంచుతున్నారు. ఇప్పటివరకు జరిగిన పోటీల్లో మండల స్థాయి నుండి డివిజన్ స్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి ఎంపికయ్యారు. ఇప్పుడు జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు గురుకుల పాఠశాల లోని తొమ్మిదవ తరగతి చదువుతున్న పవన్ గణేష్ అనే విద్యార్థి 400 మీటర్ల విభాగంలో ఎన్నికయ్యాడు.

దీంతో పాఠశాలలో కోలాహలం ప్రారంభ మయింది.

పాఠశాల ప్రిన్సిపాల్ సాల్మన్ రాజు, వ్యాయామ ఉపాధ్యా యుడు మన్మధరావు ఇతర సిబ్బంది పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు.

## నర్సీపట్నంలో రెండు డెంగ్యూ కేసులు నమోదు



నర్సీపట్నం : గత రెండు నెలలుగా నర్సీపట్నంలో డెంగ్యూ నివారణకై ప్రత్యేకంగా ఎన్ఎండిసి బృందం పర్యటిస్తున్న సంగతి పాఠకులకు తెలిసిందే .గతేడాది ఇదే సమయానికి సుమారు 45 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది లో కేవలం 10 లోపు నమోదు కావడం వీరి కృషికి నిదర్శనం . గురువారం మున్సి పాలిటీ పరిధిలోని కొత్త రెడ్డి పాలెం లో భద్రాక్ష వీర్రాజు రామారావు పేట కు చెందిన నీటి కొండ మణి అనే మహిళకు డెంగ్యూ పాజిటివ్ వచ్చినట్లు ఎన్ఎండిసి (కమిటీ సభ్యులు తెలిపారు మొబైల్ మలేరియా డెంగ్యూ అవేర్నెస్ క్యాంపైన్ క్లినిక్) సభ్యులు హెల్త్ అసిస్టెంట్ జయ కుమార్ ,ఈశ్వరరావు హెల్త్ ఎడ్యుకేటర్ సత్యవతి , ఏయన్ ఎం లు భవాని సన్యాసమ్మ , ఆశ వర్కర్లు లక్ష్మి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అని విజయభాను ప్రతినిధికి తెలిపారు.

## నేడు మాజీ మంత్రి గురునాధరావు 18వ వర్ధంతి



అనకాపల్లి : అనకాపల్లి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో మాజీ మంత్రి వర్యులు దివంగత నేత స్వర్గీయ గుడివాడ గురునాధ రావు 18 వ వర్ధంతి కార్య క్రమం. శుక్రవారం ఉదయం 9:00 గం॥లకు నిర్వహించ నున్నట్లు పట్టణ పార్టీ అధ్య క్షులు మందపాటి జానకిరామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక రామచంద్ర థియేటర్ గల ఉడ్ పేట షాపింగ్ కాంప్లెక్స్ వద్ద నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే మండలంలో తగరంపూడి గ్రామంలో స్వర్గీయ గుడివాడ గురునాధరావు విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి వై యస్ ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనవలసిందిగా కోరారు.

## కెమికల్ ఉత్పత్తులతో మత్స్య సంపదకు నష్టం

విశాఖపట్నం: విశాఖపట్నం, విజయనగరం, కోస్తా తీర ప్రాంతంలో గల ఫార్మా కెమికల్ ఉత్తత్తుల నుండి వెలువడే వ్యర్ధ రసాయనాల వల్ల మత్స్య సంపద దెబ్బతిని మత్స్యకారులు దుర్భర జీవితం గడుపుతున్నారని ఏపిటిఎస్ ఎన్జీవోల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పిఎల్ఎన్.రావు ఆవేదన వ్యక్తం చేశారు. విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 15 ఏళ్ళుగా వ్యర్ధాలను వదులుతుండడం వల్ల సముద్రంలోని మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది మత్స్య కారుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిం దని ఆందో ళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు జోక్యం చేసుకుని మత్స్యకారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టు కుని తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంజిత్ కుమార్, అంజయ్య, శ్రీకాంత్, పి.సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మత్సకారుల సమస్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది



అన్నారు. అలాగే డీజిల్ సబ్సీడీ రూ.6 నుండి రూ.9 లకు పెంచుతూ 81 బంకులలో నేరుగా సబ్సీడీ మినహాయింపు ఇచ్చే వెసలుబాటు కల్పించామన్నారు. వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు భీమా 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచామన్నారు. జి.ఎస్.పి.సి బకాయి ఉన్న నిధులు నేరుగా ప్రభుత్వం ఇవ్వడం వలన 16500 మత్సకార కుటుంబాలకు లబ్ది చేకూరిందన్నారు. రాష్ట్రంలో కేవలం 5 నెలల కాలంలో 4 లక్షల ఊధ్యోగాలు ఇచ్చి నిరుధ్యోగాన్ని పారద్రోలామన్నారు. 46 లక్షల రైతు కుటుంబాలకు రైతు భరోసా అందించి ఆటో, టాక్సీ కార్మికులకు వాహన మొత్రలతో పాటు అగ్రిగోల్డ్ బాధితులను అదుకున్నామన్నారు. ఎస్.సి, ఎస్.టి బి.సిలా జీవితాలను మార్చేందుకు నామినేటెడ్ పదవులు, పనులు కల్పించడానికి చట్టం తీసుకువచ్చామన్నారు. ఇదే విభాగాలలో మహిళలకు 50 శాతం అమలుపరుస్తామన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రూపురేఖలు మారుస్తామన్నారు. భవిషత్తులో బడుగు బలహీన పేద వర్గాల పిల్లలను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దేందుఉ ఇంగ్లిషు మీడియం ప్రారంబించామని ప్రజలు మద్దతు ఇవ్వాలన్నారు. 5 నెలల కాలంలోనే అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ప్రతి పక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. గ్రామాల్లో ఇంగ్లీష్ మీడియంపై ప్రతిపక్షనాయకులను నలదీయాలని, ప్రజలంతా ప్రభుత్వానికి తమ చల్లని దీవెనలు అందించాలని కోరారు. ఎం.ఎల్.ఎ సతీష్ తన అధ్యక్ష ప్రసంగంలో కోనసీమలో అధికంగా ఉండే ఎస్.సి సామాజిక వర్గం అభ్యర్ధన మేరకు కోనసీమను డా.బి.ఆర్.అంబేద్కర్ జిల్లాగా నామకరణం చేయాలని ముఖహ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. మత్సకారులకు సంభందించిన పలు డిమాండ్లను తీసుకువెళ్లారు. అంతకముందు జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్ గాడిలంక హెలిపాడ్ ప్రాంతం నుండి రోడ్డు మార్గాన పశువుల్లంక వారధికి చేరుకుని సుమారు రూ.35 కోట్లతో నిర్మించిన వై.ఎస్.ఆర్ వారధిని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి మోపిదేవి వెంకటరమణ, ఉప ముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్, మంత్రులు కురసాల కన్నబాబు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అవంతి శ్రీనివాస్, కాపు కార్పొరేషన్ ఛైర్మన్, శాసనసభ్యులు జక్కంపూడి రాజా, పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్, వంగా గీతా విశ్వనాథ్, చింతా అనూరాధ, మాజీ ఎంపి పండుల రవీంద్రబాబు, శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, చిర్ల జగ్గిరెడ్డి, రాపాక వరప్రసాదరావు, మాజీ ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు, జక్కంపూడి విజయలక్ష్మి, ఎం.ఎల్.సి.లు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఎండీ ఆధ్వర్యంలో బ్రాయిలర్ పూజ



ఫ్యాక్టరీ బాయిలర్ పూజలో పాల్గొన్న ఎండి వి.సన్యాసినాయుడు

చోడవరం : గోవాడ షుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ వి.సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ బ్రాయిలర్‌కు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఫ్యాక్టరీ ఆవరణలో గల వేంకటేశ్వరస్వామి ఆలయ అర్చకులు గొడవర్తి తిరువెంగళా ఛార్యులు శాస్త్ర యుక్తంగా బ్రాయిలర్‌కు పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ ఎం.డితో పాటు ఫ్యాక్టరీ ఉన్నత అధికారులు, షుగర్ ఫ్యాక్టరీ వర్కర్సు గుర్తింపు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాయి సూరిబాబు, శరగడం రాము నాయుడు, ఏవో పప్పల రమణమూర్తి, రవికుమార్, మురళీ, పి.ఎస్.నాయుడు, కనిశెట్టి ఈశ్వరరావు, ఫ్యాక్టరీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహానికి ఇన్సులిన్ ని మించిన చికిత్స- సిసిఎంబి



హైదరాబాద్ : మధుమేహం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మిలియన్ల జనాభాను కబళిస్తున్న వ్యాధి. కేవలం భారత దేశం లోనే రమారమి 60 మిలియన్ల మంది దీని బారిన పడుతున్నారు. ఈ వ్యాధి జీవ ప్రక్రియకు సంబంధించిన ఇన్సులిన్ విడుదల, జీవ ప్రక్రియ వలన రక్తంలో చక్కెర అధికమవుతున్న ప్రక్రియ.

జీవ కణాల్లో పెరుగుతున్న అనేక రకమైన ఒత్తిడులకు ఇన్సులిన్ నిర్మాణము, ప్రక్రియ చర్యల్లో వస్తున్న మార్పుల కారణమై తత్ఫలితంగా మధుమేహం సంభవిస్తుంది. ప్రస్తుతం ఇన్సులిన్ తయారయ్యే విధానం జీవ ప్రక్రియకు దాని పరిపక్వత, విడుదలయ్యే విధానం మధుమేహానికి దారితీస్తున్న పరిస్థితుల పై అవగాహన లేదు. సిఎస్ఐఆర్-సిసిఎంబి లో డాక్టర్ యోగేంద్ర శర్మ గారి నాయకత్వంలో ఆనంద శర్మ, డాక్టర్ రాధిక ఖందేల్ వాల్ లు సెక్రెట్ గోగిల్ అనే ప్రొటీన్, ఇన్సులిన్ లో కలసి స్థూలకాయ ప్రభావం వలన కలుగుతున్న మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వివిధ ఒత్తిళ్ళను తగ్గిస్తూ, ఇన్సులిన్ ను స్థిరీకరిస్తున్నట్లు తెలుసుకున్నారు. స్థూలకాయం వల్ల మధుమేహ ప్రభావితమైన ఎలుకలకు సెక్రటే గోగిల్ ఇంజక్షన్ ఇవ్వడం వలన రక్త ప్రసరణలో అధికంగా ఉన్న ఇన్సులిన్ ను తగ్గించడం, కొవ్వును నియంత్రించడం సాధ్యపడిందని నిరూపించారు. ఈ ప్రొటీన్ ఇంజక్షన్ వలన జంతువుల్లో ఎల్ డిఎల్ కొలెస్ట్రాల్ కొవ్వు దాటి ఉదర కణాలలో తగ్గుతాయని తెలిసింది. ఈ పరిశోధనా ఫలితాలు సెక్రెట్ గోగిన్ ఇంజక్షన్ ను ఇన్సులిన్ ను బంధించి మధుమేహ వ్యాధిని నియంత్రించడం లో ప్రముఖ పాత్ర వహిస్తుందని ఐ-సైన్స్ (i-SCIENCE) అనే అంతర్జాతీయ విజ్ఞాన పత్రికల్లో ప్రచురించారు. కాల్షియమ్ ను బంధిస్తున్న ప్రొటీన్ల పై పరిశోధనలు చేస్తూ సిసిఎంబి శాస్త్రవేత్తలు మధుమేహ వ్యాధి నియంత్రణను కనుగొన్న విధానం జీవశాస్త్రాల్లో ప్రాథమిక పరిశోధనలు వివిధ సమస్యల పరిష్కార మార్గాన్ని ఎలా చూపిస్తాయో తెలియజేస్తున్నాయని సిసిఎంబి నిర్దేశకులు డాక్టర్ రాకేష్ మిశ్రా తెలిపారు.

## ప్రపంచంలో రాణించాలంటే ఆంగ్లం అవసరం

తిరిగి ఇప్పించాలి అన్నారు.

అంతకుముందు జాయింట్ కలెక్టర్ ఎల్ శివ శంకర్ ఇతర అధికారులతో సమావేశం నిర్వహించి ఎస్సీ ఎస్టీ లకు సంబంధించిన సమస్యలపై చర్చించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపి అధికారులకు

తగు ఆదేశాలు ఇచ్చారు. వీటిలో ఎక్కువగా గాజువాక ప్రాంతం లోని ఎస్సీ ఎస్టీల భూ సమస్యలు ఉన్నాయి. వాటిని వెంటనే పరిష్కరించి సొంత దారులకు భూములు ఇప్పించాలని, ఎవరైనా ఎదురు తిరిగినట్లు అయితే ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులను అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ పెంచల కిషోర్, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయ ప్రకాష్, పోలీసు అధికారులు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పారిపిల్లి రామారావు, రాష్ట్ర ఎస్సీ మహిళ అధ్యక్షురాలు భూలక్ష్మి, విజిలెన్స్ మానిటరీ మెంబర్ ఏ తలపాక సుజాత , తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ మహిళా మిత్ర..

పెరిగిపోయిందని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని సోషల్ మీడియా ద్వారా ఆడవాళ్లపై అత్యాచారాలు పెరుగుతున్నాయని, సైబర్ క్రైం వ్యవస్థ తమ శాయశక్తుల నేరాలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తూనే ఉందని పేర్కొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

మత్స్యకారుల కోసం వై.యస్.ఆర్ మత్స్యకార భరోసాలో వేట నిషేద కాలంలో మత్స్యకారులు ఒక్కొకరికి రూ.10,000 లు, డీజిల్ ఆయిల్ పై సబ్సిడీ అన్ని రిజిస్టర్డ్ మెకానైజ్డ్ బోట్లకు ప్రతి లీటరు డీజెల్ పై రూ.9 లు సబ్సిడీ మరియు సముద్రంలో చేపల వేటకు వెళ్ళే వారికీ ప్రమాదవశాత్తు చేపల వేటలో మరణించిన మత్స్యకార కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియ మరియు ఆక్వా రైతులకు విద్యుత్ యూనిట్ రూ.1.50 కే సరఫరా వంటి పథకాలను అర్హులైన మత్స్యకరులందరికీ కూడా వాళ్ళ బ్యాంకు అకౌంట్ లోకి వెయ్యటం అస్వాధనీయం మని అన్నారు. ఇన్ని ప్రభుత్వాలు మారాయి కాని ఏ ఒక్క ప్రభుత్వం కూడా మత్స్యకారుల కోసం ఇలాంటి నిర్ణయాన్ని తీసుకోలేదని, జగన్మోహనరెడ్డి పాద యాత్రలో మత్స్యకార గ్రామాలను అన్నింటిని సందర్శించటం జరిగిందని. అందులో మత్స్యకారులు చెప్పిన సమస్యను తెలుసుకొని సమస్యలను మ్యానిఫెస్ట్ లో పెట్టి దీన్ని అమలు చెయ్యటం మత్స్యకారులందరి తరపు నుంచి కూడా సంతోషం వ్యక్తం తెలియపరుస్తున్నాం అని చెప్పారు. పై కార్యక్రమంలో మత్స్య శాఖ సహాయ సంచాలకులు పి లక్ష్మణరావు, మత్స్య శాఖ అబివృద్ధి అదికారి డాక్టర్ పి శ్రీనివాస్, తహసిల్దార్ ఈశ్వరరావు,ఎం పి డి ఓ డి.వెంకటరమణ, మత్స్యకార నాయకులు నాయుకులు కోలా.గురువులు, మాజీ ఎం.పి.టి.సి. డి. ఏడుకొండలు, ఎం.అమర్ నాథ్, చెన్నా దాస్, కొండ బాబు, నల్ల బాబు, ఎల్లాజి, అమ్మోరు, ఎ.నరసింగ రావు,వి.కొండబాబు, కదిరి ఎల్లాజి, మైలపల్లి షణ్ముఖ రావు, నియోజవర్గ వై.యస్.ఆర్ నాయకులు పాల్గొన్నారు.

## మద్దిలపాలెంలో శంకర్ ఫౌండేషన్ కార్యాలయం



విశాఖపట్నం ఉత్తర ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ కమ్యూనిటీ ఐ కేర్ హాస్పిటల్ శంకర్ ఫౌండేషన్ ఐ ఇన్స్టిట్యూట్, విశాఖపట్నం నగరంలో ప్రజలకు దగ్గరగా ఉండేలా మద్దిలపాలంలో మరో శాఖను ప్రారంభిం చింది. ఇక్కడ పిఠాపురం కాలనీ, మద్దిలపాలెం లో కళాభారతి ఆడిటోరియం ఎదురుగా కొత్త ఆసుపత్రి భవనాన్ని వి.ఎం.ఆర్.డి.ఎ ఛైర్మన్ ద్రోణం రాజు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ మరియు సిఇఒ కెబిఎన్ మణిమల మాట్లాడుతూ, శంకర్ ఫౌండేషన్ ఐ ఇన్స్టిట్యూట్ కు గత మూడు సంవత్సరాలుగా మద్దతు ఇస్తున్న ఐనాక్స్ లీజర్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ పి.కె.జైన్ కు ధన్యవాదాలనీ, అంధత్వాన్ని తొలగించడానికి ఇప్పటివరకు ఐనాక్స్ గ్రూప్ యొక్క సిఎస్ఆర్ నుండి 2.46 కోట్లు రూపాయలు శంకర్ ఫౌండేషను విరాళంగా ఇచ్చారని, ఫౌండేషను ఇచ్చిన సహాయానికి ప్రతిఫలంగా మద్దిలపాలంలోని ఈ 'కొత్త క్యాంపసక్కు శంకర్ ఫౌండేషన్ ఐ ఇనిస్టిట్యూట్, ఐనాక్స్ క్యాంపస్ అని పేరు పెట్టామని వెల్లడించారు, ఈ కొత్త హాస్పిటల్లో జనరల్ ఆప్తాల్మాలజీ, కంటిశుక్లం, రెటినా, గ్లాకోమా, కార్నియా మరియు ఇతర కంటి సమస్యలకు చికిత్స చేయడానికి డయాగ్నోస్టిక్ పరికరాల తో పాటు రెండు అధునాతన ఆపరేషన్ థియేటర్లు కూడా ఉన్నాయని వివరించారు. ఉత్తర ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా ఒడిశా సరిహద్దు జిల్లాల్లో కూడా అంధత్వాన్ని నిర్మూలించడానికి శంకర్ ఫౌండేషన్ నిరంతరం ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. ద్రోణం రాజు శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్లోని ఉన్న ప్రజలందరికీ విద్య మరియు ఆరోగ్యము అందించడానికి అమలు చేస్తున్న వివిధ పథకాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని వివరించారు, ముఖ్యంగా పిల్లల కంటి ఆరోగ్యం కోసం ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ సేవలను కూడా అభినందించారు.

ఈ ప్రారంభ కార్యక్రమంలో మోహిత్ భార్గవ్ రీజినల్ డైరెక్టర్, ఐనాక్స్ లీజర్ ప్రైవేట్ లిమిటెడ్, విజయ్ కుమార్, (ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ, శంకర్ ఫౌండేషన్), డాక్టర్ టి. రవీంద్ర, డాక్టర్ కృష్ణ, డాక్టర్ నస్రీన్, డాక్టర్ రష్మి మరియు శంకర్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర సంపద ఏ ఒక్కరి సొత్తూ కాదు

విజయనగరం : సముద్రాన్నే నమ్ముకొని చేపలవేట వృత్తిగా సాగిస్తున్న మత్స్యకారులకు ప్రభుత్వం మంచి అవకాశాన్ని కల్పించిందని పట్టణాభివృద్ధి, మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశంసించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, అన్ని వర్గాల వారికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. గురువారం జిల్లాలో మంత్రి మాట్లాడుతూ.. పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా మత్స్యకారులకు రూ. 500 కోట్ల బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలను ఆదుకోవడానికి 10 వేల రూపాయలు ఇస్తుందని, జిల్లాలో 2645 మత్స్యకార కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. డీజిల్ సబ్సిడీని 6 రూపాయల 3 పైసలు నుంచి 9 రూపాయలకి పెంచామని.. మత్స్యకారులు ప్రమాదవశాత్తు మరణిస్తే గతంలో రూ.5 లక్షల ఇచ్చేవారని.. దానిని తమ ప్రభుత్వం ఇప్పుడు రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు.

### గత ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది

గత టీడీపీ ప్రభుత్వం మాదిరి మాటల చెప్తూ కాలం గడిపే ప్రభుత్వం తమది కాదని బొత్స విమర్శించారు. చింతపల్లిలో మినీ జెట్టీకి సీఎం జగన్ స్వయంగా శంకుస్థాపన చేస్తారని, దీనిపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతాలు చేస్తున్నాయని మండిపడ్డారు. గత ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, వాళ్ళు ఈ రోజు వచ్చి మాట్లాడుతుంటే విడ్డురంగా ఉందన్నారు. ఇంగ్లీష్ మీడియం పెట్టడం పిల్లలందరికీ ఓ గొప్ప అవకాశమన్నారు. విమర్శలు చేసే వాళ్ళ పిల్లలందరు ఎక్కడ చదువుతున్నారో ఒక్కసారి అత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలవడమే తమ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర సంపద ఏ ఒక్కరిదో కాదని.. ప్రతి ఒక్కరిదని వ్యాఖ్యానించారు.

### మీ సంక్షేమ కోసం పాటుపడతాం

కొంతమంది నాయకులు అభివృద్ధికి సహకరించలేదని, ఇక నుంచి వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని జిల్లాను అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్తామని బొత్స హామీ ఇచ్చారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తమ సమస్యగా స్వీకరించి దాని పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని చెప్పారు.

## శ్రీశైలం డ్యాంకు ఎలాంటి ముప్పులేద

ప్రతిపక్షాలు, కొన్ని మీడియా సంస్థలు చేస్తున్న ఆరోపణలు సత్యదూరమని వివరించారు. ప్రజల్లో లేనిపోని అనుమానాలు, అపోహలు కల్పించవద్దని మంత్రి అనిల్ కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## అందుకే లూలూ సంస్థకు భూములు రద్దు చేశాం

ప్రభుత్వం వారికే ఇచ్చిందని విమర్శించారు. సింగిల్ బిడ్ మాత్రమే రావడంతోపాటు ఆ భూమి ప్రైమ్ ఏరియాలో ఉండటం కూడా సంస్థను రద్దు చేయడానికి ఒక కారణమన్నారు. ఈ సంస్థకు కేటాయించిన భూములపై కేసులు ఉన్నాయని మంత్రి తెలిపారు.

**అవినీతికి మేము వ్యతిరేకం**

ఇక ఆ ప్రాంతంలో రూ.50 కోట్ల ఆదాయం వస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారని, అయితే టీడీపీ చాలా తక్కువ రెంటల్ వాల్యూకు అక్కడి భూములను లూలూ సంస్థకు ఇచ్చారని వెల్లడించారు. లూలూ కంపెనీకి లెటర్ ఆఫ్ ఇండెంట్ ఇచ్చినా గత ప్రభుత్వం ఏమి చేయలేకపోయిందని విమర్శించారు. అవినీతికి తాము వ్యతిరేకమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ముందు నుంచే చెబుతూ వస్తున్నారని, అందుకే రాష్ట్ర ప్రజలకు నష్టం కలిగే ఆలోచనను నిరోధించామని తెలిపారు. ఏపీఐఐసీ దగ్గర కూడా గొప్ప టెక్నాలజీ ఉందని, గతంలో అనేక నిర్మాణాలను చేపట్టిందన్నారు. దాదాపు రూ.1000 కోట్లతో అనంతపురంలో విద్యుత్ బస్సుల నిర్మాణ సంస్థ వీరా వాహన ఉద్యోగ ప్రైవేటు లిమిటెడ్‌తో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. ఆర్బిట్రేషన్ ప్రతి ఒక్కరి హక్కు. పీపీఏల విషయంలో ఆర్బిట్రేషన్‌కు వెళ్లడంలో తప్పు లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం తప్పు చేస్తే తాము ఎందుకు తప్పుచేయాలని ప్రశ్నించారు. గత టీడీపీ ప్రభుత్వం చిన్న, మధ్యతరహా కంపెనీలకు మౌలిక వసతులు కల్పించకుండా ఇబ్బందులు పెట్టిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఇచ్చే భూములలో పరిశ్రమల నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

# నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మధురవాడ : మహా విశాఖ మధురవాడ విద్యుత్ సబ్ స్టేషను 33/11కెవి పీడర్ సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు ఎన్టీఆర్ కాలనీ నవోదయ ఫీడెర్స్ మరమ్మత్తులు కారణంగా ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్టీఆర్ కాలనీ, బక్కన్నపాలెం సి ఆర్ పి ఎఫ్ పోలీస్ బెటాలియన్, పోలీస్ బెటాలియన్ , అన్నంరాజు లేఔట్, డి ఆర్ కే రాజు లేఔట్ తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజినల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినిదిగ అదనపు ఇంజనీర్ ఎస్ వ్ ఎస్ఒ రమణ మూర్తి క ప్రకటనలో తెలిపారు.



మాధవధార లో గల అపూర్వ స్కూల్ వద్ద గల నివాసిత ప్రాంతంలో స్థానికులు పవన్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి వారికీ మహా పడిపూజ (అంబలం పూజ )కార్యక్రమం నిర్వహించారు.సింహాచలం దేవస్థానం శివాలయం అర్చకులు శ్రీను స్వామి వారి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారికీ విశేష అభిషేకాలు చేసి అంబలం పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో వందల సంఖ్యలో స్వామిలు, స్థానికులు పాల్గొనడం జరిగింది.పూజ అనంతరం కైంకర్యం,ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

# పోటెత్తిన బీసీ రుణ గ్రహీతలు


***75 యూనిట్లకు 930 మంది హాజరు***

***రెండు రోజులుగా నర్సీపట్నం మండల పరిషత్ కార్యాలయంలో రుణ గ్రహీతలు హడావుడి***



నర్సీపట్నం : మండలంలోని 9 పంచాయతీలకు సంబంధించి కాపు, బిసి, మైనారిటీ బ్యాక్వర్డ్ క్లాసెస్ వర్గాలకు సంబంధించి రుణ గ్రహీతలకు బ్యాంకు అధికారుల సమక్షంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి యన్. జయ మాధవి ఇంటర్వ్యూలు నిర్వహించారు. బిసి రుణాలకు సంబంధించి 75 యూనిట్లు కి 930 మంది దరఖాస్తు చేసుకోగా , 700 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కాపు రుణాలకు సంబంధించి 337 మంది దరఖాస్తు చేసుకోగా 330 మంది హాజరయ్యారు. 250 యూనిట్లు ఉన్నట్లు ఆమె తెలిపారు. 9 పంచాయతీలోని ఎం బి సి కి సంబంధించి 182 మంది హాజరయ్యారు. గతంలో 30 వేలు ఉండే ఈ రుణాలను ప్రస్తుతం 50 వేలు చేస్తూ బ్యాంకు లింకేజీ లేకుండా ఇస్తారని ఆమె అన్నారు. వేములపూడి ఏపీజీవీబీ, నర్సీపట్నం యూనియన్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలకు హాజరు అయ్యారని ఆమె తెలిపారు.

# ఉన్నత విద్యా ఫలాలు సామాన్యులకు చేరాలి




ఆంధ్రాయూనివర్సిటీ : ఉన్నత విద్యాఫలాలు సామాన్యులకు చేరితేనే దేశం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని ఆంధ్రాయూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తెలిపారు. వర్సిటీలోని డాక్టర్ విఎస్.కృష్ణా లైబ్రరీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ నాణ్యమైన పరిశోధనలకు చిరునామాగా ఆంధ్రాయూనివర్సిటీ పేరుగాంచిందన్నారు. వర్సిటీలో బోధన, పరిశోధన రంగాలకు పెద్ద పీట వేస్తున్నట్టు చెప్పారు. వర్సిటీ ఉపకులపతి ఆచార్య పివిజిడి.ప్రసాదరెడ్డి విద్యార్థుల సంక్షేమానికి వినూత్న ప్రణాళికలు అమలుచేస్తున్నట్టు చెప్పారు. వర్సిటీలో ఆధునిక హంగులతో, సాంకేతిక సదుపాయాలతో డాక్టర్ విఎస్.కృష్ణా లైబ్రరీ విద్యార్థులకు సరస్వతీ నిలయంగా మారిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలం నుంచి మేధావుల విలువైన రచనలు సామాన్యులను సైతం ఎంతో ప్రభావం చేశాయని గుర్తుచేశారు. అటువంటి రచనలు ఎయులైబ్రరీలో కొలువై ఉండడం గర్వించదగ్గ పరిణామం అన్నారు. గ్రంథాలయ ఉన్నతాధికారులు, సిబ్బంది పనితీరును ప్రశంసించారు. డాక్టర్ విఎస్.కృష్ణా గ్రంథాలయం గౌరవ లైబ్రేరియన్ ఆచార్య కె.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ వారం రోజుల పాటు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు స్థానికులు, విద్యార్థులు, పరిశోధకులు, ఆచార్యులను ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. విలువైన రచనలు, సాంకేతిక అంశాలు, పరిశోధనాంశాలు, మెరుగైన పరిశోధనకు అవసరమయ్యే సాంకేతిక అంశాలు, లైబ్రరీ సిబ్బందికి విధి నిర్వహణలో ఉపయుక్తంగా ఉండే వివిధ అంశాలపై వారం రోజులపాటు నిపుణులతో ప్రత్యేక వర్క్ షాపులు నిర్వహించినట్టు చెప్పారు. ఈ విషయంలో వర్సిటీ ఉన్నతాధికారుల ప్రోత్సాహం వెలకట్టలేనిదిగా పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి, వర్క్ షాపుల్లో పాల్గొన్న ప్రతినిధులకు రిజిస్ట్రార్ చేతుల మీదుగా సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పరిశోధకులు, విద్యార్థులు, ఆచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి పెద్దపీట

## విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ



న్యూఢిల్లీ : ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా దేశరాజధాని న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ మత్స్యకార యువజన సమాఖ్య ఆధ్వర్యంలో వాసుపల్లి జానకిరామ్ విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణను ఢిల్లీలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మత్స్యకారులకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందజేస్తామని హామీనిచ్చారు.

తమ అధినేత జగన్మోహనరెడ్డి మత్స్యకారుల సంక్షేమానికి పెద్ద పీట వేసేలా కార్యాచరణ రూపొందించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వాసుపల్లి రాము తదితరులు ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకి సన్మానం చేసిన వారిలో వున్నారు.

**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**
కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఆర్‌టిసి/18-19/223**

1. ఎన్‌డి(వి) వద్ద ఎంవైయు డిపార్టుమెంట్ కొరకు డిజిటల్ సీల్డ్ టెండర్లు మొబైల్ ట్రెయిలర్ మౌంటెడ్ 200 కెవిఎ, 415వి, 50హెచ్‌జెడ్, స్వచ్ఛమైన సైన్ వేవ్ టైప్ యుపిఎస్ సిస్టమ్ కోసం సరఫరా, పరీక్ష మరియు కమీషన్ కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఆహ్వానించబడ్డాయి.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **www.defproc.gov.in** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 2,93,600/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **07 డిసెంబరు 19 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0195/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**

**ఉత్తర రైల్వే**
**ఇ-ప్రొక్యూర్‌మెంటు పద్ధతి ద్వారా టెండర్ల ఆహ్వానం**

ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ల మేనేజర్, ఉత్తర రైల్వే న్యూఢిల్లీ-110001 వారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానంపై భారతరాష్ట్రపతి తరపున దిగువ ఐటమ్‌ల సరఫరా కొరకు టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

| క్ర.సం | టెండరు నెం. | వివరణ | పరిమాణం | గడువు తేది |
|---|---|---|---|---|
| 01 | 07191034ఎ | యాక్సిల్ బాక్స్ గైడ్ కొరకు గైడ్ బుష్ | 28187 నెం.లు | 16.12.19 |
| 02 | 08191521 | ఒకే ఒక విభాగం డిజిటల్ యాక్సిల్ కౌంటర్ (ఎస్‌ఎస్‌డిఎసి) | 9 నెం.లు/ సెట్లు | 16.12.19 |
| 03 | 11192045 | మాన్యువల్ మెటల్ ఎఆర్‌సి వెల్డింగ్ ఎలక్ట్రోడ్స్ క్లాస్ ఎం-2 | 196000 ఎంటిఆర్ | 18.12.19 |
| 04 | 11192046 | సాలిడ్ ఎంఐజి/ఎంజి వెల్డింగ్ ఫిల్లర్ వైర్ | 24500 కేజీలు | 18.12.19 |
| 05 | 08195654 | ఎయిర్ కోర్ ఇండక్టర్ కొరకు బేస్ & కవర్‌కు అమరిక | 700 సెట్లు | 25.12.19 |

గమనిక : 1. అమ్మకందారులు పూర్తి వివరాలను ఐఆర్‌ఇపిఎస్ సైట్ **www.ireps.gov.in** లో డౌన్ లోడ్ చేసుకొనవచ్చును. 2. మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు
టెండరు ప్రకటన నెం. 14/2019-2020 తేది: 20.11.2019 **3728/2019**
వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు

# పాఠశాల పునరుద్ధరణ



విశాఖపట్నం : 125 సంవత్సరాల చరిత్ర కలిగిన కలిగిన రైల్వే హెరిటేజ్ బిల్డింగ్ మరియు 1965 నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల గా విరాజిల్లుతున్న ఆ భవనం హుద్ హుడ్ తుఫాన్ తర్వాత దాదాపుగా శిథిలావస్థకు చేరి ఎవరూ పట్టించుకోని పరిస్థితుల్లో మన అందరి బడి కోసం సేవా సంఘాన్ని స్థాపించి మొత్తం భవనాన్ని పునరుద్ధరించిన మళ్లీ స్కూల్ కి అంకితం చేయడం జరిగింది అదే కాకుండా ఏ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కి కూడా లేనటువంటి అద్భుతమైన ఆర్చి మరియు గేటు తో కూడిన గోడ నిర్మించడం జరిగినది పూర్వ విద్యార్థులు అయినటువంటి రామ్ గారు అమెరికా నుంచి హరీష్ ఆస్ట్రేలియా నుంచి తమ శక్తి వంచన లేకుండా ఆర్థిక మరియు హార్దిక సహాయ సహకారాలు అందించారు.

స్కూల్ కోసం గత మూడు సంవత్సరాల నుంచి అహర్నిశలు శ్రమించి మళ్లీ పూర్వ వైభవాన్ని తీసుకు రావడానికి మన అందరి బడి కోసం సేవా సంఘం ఎప్పటికప్పుడు నూతన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంది ఈ సందర్భంగా మరింత మంది పూర్వ విద్యార్థులకు స్ఫూర్తి దాయకం కావడానికి నవంబర్ 23 ,24 తారీకులలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల రైల్వే వైర్లెస్ కాలనీలో విజయోత్సవ సంబరాలు జరపడానికి నిర్ణయించామని సంఘం అధ్యక్షుడు రైల్వే అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ పి ఎన్ విజయ్ కుమార్ తెలియ చేసారు.

ఈ పాఠశాలలో చదివిన ప్రతి పూర్వ విద్యార్థి ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని విజయవంతం చేయమని కోరడం జరిగింది. వాసుపల్లి గణేష్ కుమార్ , ద్రోణంరాజు శ్రీనివాస్ , డివిజనల్ రైల్వే మేనేజర్, డిప్యూటీ సీఎం మేడం మొదలగు వారి చేతుల మీద ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో కార్యవర్గం సభ్యులు తిరుమల కుమార్, కాకర శ్రీను, మూర్తి, రవి, జయ, ఝాన్సి, ఉష , రవిశంకర్, సత్యన్నారాయణ మరియు గౌరీ శంకర్ పాల్గొన్నారు.

# విశాఖ జంతుప్రదర్శన శాలకు కొత్త నేస్తాలు





మధురవాడ : మహా విశాఖ ఇందిరాగాంధీ జంతుప్రదర్శనశాల (జూ) పార్కుకు కొత్త చుట్టాలు క్షేమంగా చేరుకు న్నాయి. జంతు మార్పిడి పద్ధతిలో కోల్‌కత్తా అల్లీపూర్ జూలాజికల్ గార్డెన్ నుంచి రైలు మార్గం ద్వారా రెండు జీబ్రాలు, 2 నీటి మోనిటర్ బల్లిలు, ఒక ఆడ మార్మొసెట్, షాలిమార్ ఎక్స్‌ప్రెస్ రైలులో గురువారం క్షేమంగా చేరుకున్నా యని వాటిని జాగ్రత్తగా స్పెషల్ పార్సెల్ యూనిట్ ద్వారా జూ పార్కుకు తరలించామని తెలిపారు, వీటికి బదులుగా విశాఖ జంతు ప్రదర్శన శాల నుంచి 4 వైల్డ్ డాగ్స్‌ను, 2 రింగ్ టైల్డ్ లీమర్ కోతులను, 2 గ్రే పెలికాన్‌లను కోల్‌కతాలోని అల్లీపూర్‌లో గల జూలాజికల్ గార్డెన్‌కి ఈనెల 18వ తారీఖున తరలించామని అవి కూడా క్షేమంగా చేరాయని అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కొత్త జంతువులు విశాఖ వాసులను ఎంతగానో ఆకట్టుకోనున్నాయని తెలిపారు, వీటిని 21 రోజుల పాటు అబ్జర్వేషన్‌లో పెట్టి అనంతరం ప్రజల సందర్శనార్థం ఉంచుతామని జూపార్క్ క్యూరేటర్ యశోదబాయి తెలిపారు.

# శాఖ వర్గీకరణ చెల్లదు



పెందుర్తి : ఎస్సీలను విభజించి పాలించడానికి వర్గీకరించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున విభజన కుట్ర పన్నుతున్నాయని రాష్ట్ర మాలమహానాడు వ్యవస్థాపకుడు మరియు రాష్ట్ర మాల సంఘాల రాజ వర్గీకరణ వ్యతిరేక ఎడ్వయిజరి బోర్డు ఛీఫ్ ఎడ్వయిజర్ కె.బి.ఆర్. అంబెడ్కర్ అన్నారు. పెందుర్తి లో అంబెడ్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాజ వర్గీకరణ చెల్లదని 2004 లో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చిన ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ఈ షెడ్యూల్ కులాల ఐక్యతను దెబ్బతీయాలనే దురుద్దేసంతో ఏం పీ ఆర్ ఎస్ నాయకుడు మందా కృష్ణ మాదిగ ను పావుగా వాడుతున్నారని ఈ విషయాన్ని గ్రహించని మందా ఆ ఉచ్చులో పడి బాబాసాహెబ్ అంబెద్కర్ ఆశయాలకు విరుద్ధంగా విభజనకు వారికి తోడ్పడి SC లను రెచ్చగొడుతున్నారు. ఈ కుట్రలు చెల్లబోనివ్వమని కాబట్టి రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే కొన్ని జిల్లాల్లో సన్నాహక శిబిరాలను ఏర్పాటు చేసి అందరికి అవగాహన కల్పిస్తున్నామని దీనికి వ్యతిరేకంగా మా నిరసనలు తెలుపుట కోసం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5 లక్షల అంబేద్కరీయులు, మాలలు తో త్వరలో మాలల యుద్ధభేరి కార్యక్రమాన్ని చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కి కనువిప్పు కలిగిస్తామని అన్నారు.రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షుడు బేతాల.శరత్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వంనకు నిజంగా ఎస్సిల పై ప్రేమ ఉంటే కార్పొరేషన్ విభజన చేసి ఉండదని వీలైతే నిధులు పెంచి మా ఆర్థికాభివృద్ధి కి తోడ్పడాలని అంతేగాని ఇలా తప్పుడు జి ఓ లు తో మాలో మాకు చిచ్చులు పెట్టొద్దని అన్నారు. నిజంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు

ఈ మధ్య ఇచ్చిన అయోధ్య తీర్పును గౌరవించే మంచి స్వభావం ఉంటే 2004 లో ఎస్సిల వర్గీకరణ చెల్లదని చెప్పిన తీర్పు ను కూడా స్వీకరించాలని ఆ ధైర్యం నిజంగా మీ ప్రభుత్వాలుకి ఉందా అని అడిగారు. ఈ కార్యక్రమంలో దళిత లిబరేషన్ ఆర్గనైజేషన్ విశాఖ జిల్లా ప్రెసిడెంట్ కుర్మా.యోహాను,రాష్ట్ర ఎడ్వయిజరి మెంబర్ గుంజా.చింతయ్య, నేతల.రాజీవ్,బోర.రాజీవ్ గాంధీ,ఎస్.కోట నియోజకవర్గ నాయకుడు కె.మల్లిబాబు,కొత్తవలస మండల నాయకులు మట్టా. శ్రీను,పెందుర్తి SC నాయకుడు జె.దిలీప్ తదితరులు అంతా పాల్గొన్నారు.

# జియో ఇంజనీరింగ్ పరిశోధకునికి యంగ్ ఎచీవర్ అవార్డు




ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యా లయం జియో ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి గడికందుల నరసింహారావుకు ప్రతిష్టాత్మక మైన యంగ్ ఎచీవర్ అవార్డు లభించింది. ఇటీవల షిల్లాంగ్‌లోని ఇస్రోకు చెందిన నార్త్ ఈస్ట్రన్ అప్లికేషన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో నరసింహారావు ఈ అవార్డును అందుకున్నారు. విపత్తు నిర్వహణ, జియో ఇంజనీరింగ్ స్పేషియల్ టెక్నాలజీలో చేసిన పరిశోధనలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రధానం చేసింది. మేఘాలయ గవర్నర్ తథాగత రాయ్ చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు.

కార్యక్రమంలో ఇస్రో ఎన్ఇఎస్ఏసి సంచాలకుల పి.ఎల్.ఎన్ రాజు, ఇస్రో ఎస్ఏసి కేంద్రం సంచాలకులు తపన్ మిశ్రా, ఇస్రో సీనియన్ శాస్త్రవేత్త శక్తికాంత్ శర్మ, శమీర్ శరణ్ షిల్లాంగ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ఎస్.కె శ్రీవత్సవ తదితరులు పాల్గొన్నారు. నరసింహారావు ఏయూ జియో ఇంజనీరింగ్ ఆచార్యులు జగదీశ్వర రావు పర్యవేక్షణలో పరిశోధనలు జరిపారు. ప్రస్తుతం నరసింహారావు సెంచూరియన్ వర్సిటీలో అధ్యాపకునిగా సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా నరసింహారావును ఏయూ పూర్వ ఉపుకులపతి, సెంచూరియన్ వర్సిటీ వీసీ ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు అభినందించారు.

# విజయనగరం జిల్లాలో రోడ్డు ప్రమాదం

విజయనగరం: శృంగవరపుకోట మండలం జలగలబంధ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు ఆటోలు ఢీ కొన్నాయి. ఈ ఘటనలో 16మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను విశాఖ కెజిహెచ్‌కి తరలించారు. గాయపడిన వారిలో ఐదుగురు చిన్నపిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విజయభాను
## సంపాదకీయం

### పౌర పట్టిక

జాతీయ పౌర పట్టిక, పౌరసత్వ సవరణ బిల్లుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో చేసిన ప్రకటన దేశవ్యాప్తంగా భిన్నవర్గాల్లో ఆందోళన కలిగిస్తున్నది. అస్సాం తరహాలోనే దేశవ్యాప్తంగా జాతీయ పౌర పట్టికను తయారు చేస్తామని అమిత్ షా ప్రకటించారు. ఏ మతానికి చెందిన వారూ ఆందోళన చెందనవసరం లేదని, ఇది ప్రతి పౌరుడిని పౌర పట్టికలో చేర్చే ఒక ప్రక్రియ మాత్రమే అని ఆయన అన్నారు. అస్సాం పౌరసత్వ పట్టిక సుప్రీంకోర్టు ఆదేశా ల ప్రకారం జరిగింది. ఇక జాతీయ పౌర పట్టికను దేశవ్యాప్తంగా చేపడుతామని ఆయన వివరించా రు. కానీ జాతీయ పౌర పట్టిక, పౌరసత్వ సవరణ బిల్లు అనే ఈ రెండు అంశాలు అమిత్ షా చెప్పినంత తేలికైన అంశాలు కాదు. అస్సాంలో చేపట్టిన ఈ ప్రక్రియను ఆ రాష్ట్రంలోని బీజేపీ నాయకులనే వ్యతిరేకిస్తున్నారనేది గమనించాల్సిన విషయం. ఈశాన్యంలో బీజేపీ మిత్రపక్షాలు కూడా పౌరసత్వ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఇప్పటికే ఆందోళన సాగిస్తున్నాయి. అస్సాం పౌర పట్టికలో దాదాపు 19 లక్షల మంది పేర్లు లేవు. నిజమైన పౌరుల పేర్లు లేకపోతే ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చునని, ఇందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం కూడా చేస్తుందని అమిత్ షా రాజ్యసభలో తెలిపారు. కానీ కొన్నిపేర్లు పొరపాటున తొలిగిపోవడమో, చేరిపోవడమో ప్రధాన సమస్య కాదు. ఒక భారీ పథకాన్ని అమలు చేసినప్పుడు కొన్ని పొరపాట్లు దొర్లితే సవరించుకునే ఏర్పాటు ఉండటం మంచిదే. కానీ జాతీయ పౌరసత్వ బిల్లుకు, పౌరసత్వ సవరణ బిల్లుకు గల ప్రాతిపదికలే భిన్నవర్గాలకు అభ్యంతరకరంగా ఉన్నా యి. అమిత్ షా రాజ్యసభలో మాట్లాడే ముందు ఈ అభ్యంతరాలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకపోవడం అభ్యంతరకరం. జాతీయ పౌర పట్టిక ఇప్పుడున్న రూపంలో తిరస్కరించాలని అస్సాం ఆర్థిక మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు హేమంత బిశ్వ శర్మ బుధవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు బహిరంగంగా విజ్ఞప్తి చేశారు.అస్సాం ప్రభుత్వం ఈ పౌర పట్టికను ఆమోదించడం లేదని ఆయన స్పష్టం చేశారు. అస్సాంలో జరిగిన పౌర పట్టిక రూపకల్పన కూడా రాష్ట్ర ప్రభుత్వంతో సంబం ధం లేకుండా సాగిందని, దానిని తిరస్కరించాలని ఆయన స్పష్టం చేశారు. అస్సాం ప్రభుత్వ మే అసంతృప్తిగా ఉన్నప్పుడు, దానిని సమాధా నపరుచకుండా దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టడానికి తొందరెందుకు? హిందు, సిక్కు, జైన, బౌద్ధ, క్రిస్టియన్ శరణార్థులు దేశం విడిచి వెళ్ళవలసి ఉండదని హామీ ఇస్తున్నా. జాతీయ పౌర పట్టిక తయారుచేయడానికి ముందు పౌరసత్వ సవరణ బిల్లును తెస్తాం. ఈ బిల్లు వల్ల వీరంతా భారత పౌరసత్వం పొందుతారు అని అమిత్ షా రాజ్యసభలో వెల్లడించారు. జాతీయ పౌరపట్టిక, పౌరసత్వ సవరణ బిల్లు వేర్వేరు ప్రక్రియలు అని ఆయ న అంటున్నారు. కానీ ఈ రెండు ప్రక్రియలు వేర్వేరుగా కనిపిస్తున్నా, వీటిని కలిపి చూసినప్పుడు ఫలితాలు భిన్నంగా ఉంటాయనే ఆందోళన కూడా వ్యక్తమవుతున్నది. పౌరసత్వ సవరణ బిల్లు ప్రకారం పొరుగు దేశాల నుంచి వచ్చిన హిందు తదితర మతాల వారికి పౌరసత్వం కల్పించవ చ్చు. కానీ ముస్లింలను అందులో చేర్చలేదు. దీనివల్ల మతపరమైన వివక్ష చూపినట్టవుతుందనేది ఒక వాదన. మరి ఈ పట్టిక ముస్లింలు కానివారికి కూడా ఆందోళన ఎందుకు కలిగిస్తున్నదనేది గమనించవలసిన విషయం. దీనిని పౌరసత్వ సవరణ బిల్లుతో కలిపి చూసినప్పుడు ఈశాన్య రాష్ట్రాలలో స్థానికేతరులు స్థిరపడటానికి తలుపులు తెరిచినట్టవుతున్నది. అస్సాంలో, ఇతర ఈశాన్య రాష్ట్రాలలో బెంగాలీలు తదితర స్థానికేతరులు పెద్ద సంఖ్యలో రావ డం వల్ల స్థానికులు మైనారిటీలుగా మారిపోతున్నారు. హిందువులైనా, ముస్లింలైనా స్థానికేతరులు పెద్ద ఎత్తున రావడాన్ని ఈశాన్య రాష్ట్రాలవారు వ్యతిరేకిస్తున్నారు. పౌరసత్వ సవరణ బిల్లు ద్వారా 2014 వరకు వచ్చిన ముస్లిమేతరులందరికి పౌరపట్టికలో స్థానం లభిస్తుంది. దీంతో ఈశాన్య రాష్ట్రాలలో స్థిరపడిన బెంగాలీలు తదితరుల వలసను స్థిరీకరించినట్టవుతుంది. అందువల్లనే ఈశాన్యంలో నిరసనలు సాగుతున్నాయి. నాగాలాండ్, మిజోరం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు ఇన్నర్‌లైన్ పర్మిట్ సిస్టం ఉన్నది.ఈ విధానం వల్ల ఇతర రాషాలలోని మనదేశస్తులైనా సరే ఆ రాష్ట్రాలకు వెళ్ళడానికి అనుమతి పొందాల్సి ఉంటుంది. స్థానిక జాతుల పరిరక్షణకు ఈ విధానం ప్రవేశ పెట్టారు. ఈ ఇన్నర్‌లైన్ పర్మిట్ సిస్టంను మొత్తం ఈశాన్యానికి ప్రవేశ పెట్టాలని ఈ ప్రాంతాల వారు డిమాండ్ చేస్తున్నారు. అస్సాంతో సహా ఈశాన్య రాష్ట్రాలలో భారీ ఎత్తున ప్రదర్శనలు సాగుతున్నాయి. భారత్ విశాలమైన, భిన్న జాతుల సంస్కృతుల నిలయం. అన్ని ప్రాంతాలు, జాతులు అభివృద్ధిలో ఒకే విధంగా లేవు. అందువల్ల భిన్న జాతులు సంస్కృతుల వారికి కొన్ని రక్షణలు అవసరం. దీనివల్ల జాతీయ సమైక్యత బలపడుతుందే తప్ప ఎటువంటి ముప్పు ఉండదు. కేంద్ర ప్రభుత్వం ఈశాన్యంలోనే కాదు,

## రేపు మెగా వైద్య శిబిరం

భీమునిపట్నం: 58 వ ఫార్మసీ వారోత్సవాలు సందర్భంగా ఆనందపురం మండలం రేగానిగూడెం అంగన్వాడి కేంద్రం లో కె జి హెచ్ హాస్పటల్ వైద్యుల సహకారం తో తగరపువలస అవంతీ ఫార్మసిటి కల్ సైన్స్ కళాశాల ఆద్వర్యంలో మెగా వైద్య శిబిరం ఈ నెల 23 న నిర్వహించనున్నామని అవంతీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం బి వి రాజు,కళాశాల ఎం డి డాక్టర్ ఎం ప్రియాంక తెలిపారు.ఈ మెగా వైద్య శిభిరం లో ప్రజలకు దీర్ఘ కాలిక వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేస్తామణిని తెలిపారు.

## చిదంబరంను విచారించనున్న ఈడీ

న్యూఢిల్లీ : ఐఎన్ఎక్స్ మీడియా కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న చిదంబరం తీహార్ జైల్లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చిదంబరాన్ని నవంబర్ 22,23 వ తేదిలలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) విచారించేందుకు ఢిల్లీ హైకోర్టు అనుమతినిచ్చింది. కాగా,ఐఎన్ఎక్స్ మీడియా కేసులో పి చిదంబరాన్ని విచారించాలని కోరుతూ ఈడీ గురువారం రోజ్ అవెన్యూ కోర్టును ఆశ్రయించింది. మనీ లాండరింగ్ కేసులో ఢిల్లీ హైకోర్టు తన బెయిల్ రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ చిదంబరం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, మరోపక్క నవంబర్ 15న జస్టిస్ సురేశ్ కైట్ ఇచ్చిన తీర్పులో లోపాలున్నాయంటూ ఈడీ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది.

# 21 ఏళ్లకే న్యాయమూర్తి..!?



జైపూర్: దేశంలోనే అత్యంత చిన్న వయసులో న్యాయమూర్తి బాధ్యతలు చేపట్టబోతున్న వ్యక్తిగా రాజస్థాన్ యువకుడు రికార్డు సృష్టించాడు. మయాంక్ ప్రతాప్ అనే 21ఏళ్ల యువకుడు 2019 రాజస్థాన్ జ్యుడిషియల్ సర్వీస్(ఆర్‌జేఎస్) పరీక్షలో టాపర్‌గా నిలిచి సాధించి న్యాయమూర్తి పదవికి అర్హత సాధించాడు. జైపూర్‌లోని మాన్‌సరోవర్‌కు చెందిన మయాంక్ రాజస్థాన్ విశ్వవిద్యాలయంలో ఐదేళ్ల ఎల్‌ఎల్‌బీ కోర్సును గత ఏప్రిల్‌లో పూర్తి చేసి పట్టా పొందాడు. అనంతరం నిర్వహించిన రాజస్థాన్ జ్యుడిషియల్ సర్వీస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి.. న్యాయమూర్తి కాబోతున్న పిన్నవయస్కుడిగా చరిత్ర సృష్టించాడు. గతంలో ఆర్‌జేఎస్ పరీక్షకు హాజరయ్యేందుకు అర్హత వయసు 23ఏళ్లు ఉండేది. కాగా ఈ ఏడాదే రాజస్థాన్ హైకోర్టు దాన్ని 21ఏళ్లకు తగ్గించగా సరిగ్గా అదే వయసులో అతడు ఇందులో అర్హత సాధించడం విశేషం.

ఈ సందర్భంగా మయాంక్ ప్రతాప్ మీడియాతో మాట్లాడుతూ.. నేను ఆర్‌జేఎస్ పరీక్ష ఉత్తీర్ణత సాధించడానికి 13 గంటలు చదివాను. ఈ ఫలితంపై నేను ఎంతో సంతోషించాను. నా అభిప్రాయం ప్రకారం.. మంచి న్యాయమూర్తి కావాలంటే దయాగుణం ఎంతో ముఖ్యమైంది. ఎలాంటి బాహ్య ప్రభావాలకు లోను కాకూడదు అని తెలిపాడు. తాజాగా విడుదలైన ఆర్‌జేఎస్ ఫలితాల్లో 50శాతానికిపైగా మహిళలు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పరీక్షలో టాపర్‌గా నిలిచిన మయాంక్‌తో పాటు తన్వీమాధుర్, దీక్షా మదన్‌లను ఆ రాష్ట్ర సీఎం అశోక్ గహ్లోత్ ట్విటర్ ద్వారా అభినందించారు.

## చట్టసభల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించండి

*- శాసన మండలి ఛైర్మన్ ఎం.ఎ. షరీఫ్*



అమరావతి : రాజ్యాంగం ద్వారా సంక్రమించిన చట్టసభల బాధ్యతలను శాసన మండలి సభ్యులు సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఛైర్మన్ మహ్మద్ అహ్మద్ షరీఫ్ పిలుపునిచ్చారు. శాసనసభ సమావేశ మందిరంలో గురువారం నూతనంగా ఎంపికైన 6 కమిటీలను ఉద్దేశించి షరీఫ్ మాట్లాడారు. కార్యక్రమానికి అసెంబ్లీ కార్యదర్శి పి.బాలకృష్ణమాచార్యులు అధ్యక్షత వహించారు. తెలుగు భాషా సాంస్కృతిక అభివృద్ధి కమిటీ ఛైర్మన్ హోదాలో ఎం.ఎ.షరీఫ్ మాట్లాడుతూ తాను ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న కమిటీలో సభ్యులుగా బుద్దా వెంకటేశ్వరరావు, కేఎస్ లక్ష్మణరావు, కత్తి నర్సింహారెడ్డి, చల్లా రామకృష్ణారెడ్డి, పీవీఎన్.మాధవ్, ఏఎస్ రామకృష్ణలు కొనసాగుతారన్నారు. ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్ గా రెడ్డి సుబ్రహ్మణ్యం, సభ్యులుగా బీద రవిచంద్ర, మంతెన వెంకట సత్యనారాయణరాజు, పాకాలపాటి రఘువర్మ, జి.దీపక్‌రెడ్డి పనిచేయనున్నార్ని తెలిపారు. అదేవిధంగా ప్రచార పట్టిక కమిటీ ఛైర్మన్‌గా వైవీబీ రాజేంద్రప్రసాద్, సభ్యులుగా ఇల్లా వెంకటేశ్వరరావు, చిక్కాల రామచంద్రరావు, రామసూర్యరావు వ్యవహరించనున్నారు. నైతిక విలువల (ఎథిక్స్) కమిటీ ఛైర్మన్‌గా వెన్నపూస గోపాలరెడ్డి, సభ్యులుగా చిక్కాల రామచంద్రరావు, కేఈ ప్రభాకర్, వితపు బాలసుబ్రహ్మణ్యం, సోము వీర్రాజులు కొనసాగనున్నారు. ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్‌గా దేవసాని చినగోవిందరెడ్డి, సభ్యులుగా గౌనివారి శ్రీనివాసులు, బచ్చుల అర్జునుడు, చిల్లా రామచంద్రారెడ్డి, పి.అశోక్‌బాబు, ఎఎస్ రామకృష్ణారెడ్డి పనిచేస్తారన్నారు. ప్రభుత్వ హామీల అమలు కమిటీ ఛైర్మన్‌గా జి.తిప్పేస్వామి, సభ్యులుగా పీవీఎన్ మాధవ్, షేక్ మహ్మద్ ఇక్బాల్, కేఈ ప్రభాకర్, యానాదిపల్లి శ్రీనివాసులు రెడ్డి వ్యవహరించాలని ఛైర్మన్ నిర్ణయించారు. ఆయా కమిటీల ఛైర్మన్ లు, సభ్యులంతా క్రమం తప్పకుండా ప్రతినెలా సమీక్షా సమావేశాలను నిర్వహించి ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. అలాగే విధుల్లో ఎదురవుతున్న ఆటంకాలను అధిగమించి సంబంధిత అధికారులను సంప్రదిస్తూ ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమాజంలో ప్రజా వ్యవస్థ, శాసన వ్యవస్థ, కార్యనిర్వాహణ వ్యవస్థలతో పాటు మీడియా వ్యవస్థ ప్రాముఖ్యమైనవి అని గుర్తుచేశారు. శాసన వ్యవస్థ ద్వారా ఎంపికైన ప్రతినిధులు ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలి సమావేశంలో శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యంతో పాటు ఆయా కమిటీల ఛైర్మన్‌లు, సభ్యులు పాల్గొన్నారు. ప్రజా సంబంధిత అంశాలు, సమాజాభివృద్ధి, సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.

## గ్రామ స్థాయి నుండి టిడిపి బలోపేతానికి కృషి

### మాజీ ఎంపీపీ సకల రమణమ్మ వెల్లడి



నర్సీపట్నం : గ్రామస్థాయి నుండి టీడీపీని బలోపేతం చేసేందుకు గ్రామ కమిటీ ఏర్పాటు చేశామని మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు సుకల రమణమ్మ తెలిపారు. గురువారం చెట్టు పల్లి గ్రామంలో గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా కలిమి సత్తిబాబు కార్యదర్శిగా రుత్తల రమణబాబు ఎన్నికైనట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తో పాటు టిడిపి సీనియర్ నాయకులు సుకల అప్పలనాయుడు ,చెట్టుపల్లి నాయకులు ప్రకాష్ ,లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమయం (కవి)

### యువత

కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసులుకో
దురలవాట్లకు అవకండి మీరు బానిసలు
తల్లిదండ్రులు పెట్టుకున్నారు మీ మీద ఆశలు
అప్పులు చేసి మరి చదివిస్తున్నారు చదువులు
వాళ్ళకి చెడ్డపేరు తేవద్దు మీరసలు
కావాలి మీరు అవినీతిని అరికట్టే సింహాలు
కావొద్దు మీరు ఉగ్రవాద పోషకులు
కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసులుకో

... కవితా రచన
వైదా ఈశ్వరరావు

## పంచాంగం

మాసం : కార్తీక ; తిథి : దశమి ఉ.6.49; ఏకాదశి తె.4.38; ఉత్తర ప.3.31; రా.వ.11.23ల 12.53.

శుక్రవారం 22-11-2019

**మేషం:** ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదు ర్కొనక తప్పదు. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారులకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు.

**వృషభం** : రాజకీయాల్లో వారి కార్యక్రమాలు వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవుతారు. మీ సరదాలు కోరికలు వాయిదావేసుకోవాల్సివస్తుంది భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన కలిగిస్తుంది.

**మిథునం** :వ్యాపారాల్లో గణనీయమైన పురోభవృద్ధి సాధిస్తారు. భార్యాభర్తల మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తుతాయి. కలప, సిమెంట్, ఇసుక రంగాలలో వారికి లాభదాయకం. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తారు. దీర్ఘకాలిక పెట్టుబడులు, కాంట్రాక్టలు అనుకూలిస్తాయి. స్త్రీలకు ఆహార, ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

**కర్కాటకం** : స్థిరాస్తి కొనుగోలు వ్యవహారాలకు అనుకూలం. ఖర్చులు బాగా పెరిగే ఆస్కారం ఉంది. ధన వ్యయంలో ఏకాగ్రత అవసరం. ప్రముఖుల కలయిక సాధ్యము కాదు. ఉద్యోగస్తులు సమర్థవంతంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఇసుక కాంట్రాక్టర్లకు అధికారుల నుంచి ప్రతికూలతలు ఎదుర్కొంటారు. మీ ఔన్నత్యాన్ని ఎదుటివారు గుర్తిస్తారు.

**సింహం** : బ్యాంకు పనుల్లోను, వాహనం నడుపు తున్నప్పుడు ఏకాగ్రత వహించండి. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఒక శుభకార్యాన్ని ఘనంగా నిర్వహిస్తారు. స్త్రీల, ఆరోగ్యం క్రమంగా మెరుగు పడుతుంది. ఆదాయ వ్యయాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆత్మీయులను కలుసుకుని మీ బాధలు చెప్పుకోవాలనిపిస్తుంది.

**కన్య** :కోర్టు వ్యవహారాలు పరిష్కరించబడుతాయి. రాబడికి మించిన ఖర్చులు, చెల్లింపుల వల్ల స్వల్ప ఆటుపోట్లు తప్పవు. క్రయ విక్రయాలు సంతృప్తికరంగా ఉంటాయి. వృత్తుల వారికి మంచి గుర్తింపు, శ్రమకు తగిన ఆదా యం లభిస్తుంది. స్త్రీలకు తమ మాటే నెగ్గా లన్న పంతం అధికంగా ఉంటుంది. బంధువులతో సత్సంబంధాలు నెలకొంటాయి.

**తుల** : ఏజెంట్లు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మిశ్రమ ప్రతిఫలంగా ఉంటుంది. మిమ్ములను చిన్నచూపు చూసిన వారే మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. తొందరపాటు నిర్ణయాల వల్ల నష్టపోయే ఆస్కారం ఉంది. నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగుతాయి. స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తి, చుట్టుపక్కల వారి ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం** : స్త్రీలకు ఏ విషయంలోను మనస్థిమితం అంతగా ఉండదు. కుటుంబీకుల మధ్య అనురాగవాత్సల్యాలు పెంపొందుతాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఉత్తమం. మీ సంతానం చదువుల కోసం ధనం బాగా వెచ్చిస్తారు. మీరు ఎవరికీ ఎటువంటి హామీలు ఇవ్వడం శ్రేయస్కరం కాదు.

**ధనుస్సు** : ఉద్యోగస్తులు తోటివారితో విందులు, శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఇతరులపై ఆధారపడటం మంచిది కాదని గమనించండి. మీ సంతానం పై చదువులు, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం ఆర్థిస్తారు.

**మకరం** : వృత్తి, ఉద్యోగ విషయాల్లో అందరితో స్నేహంగా ఉండే ప్రయత్నం చేయండి. భవిష్యత్తుకు ఉపయోగపడే నూతన పరిచయాలు బాగా జరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు చేస్తారు. ఫైనా న్సు, బ్యాంకుల నుంచి పెద్ద మొత్తం ధనం డ్రా చేసే విషయంలో జాగ్రత్త వహించండి. కుటుంబ సభ్యుల ఆరోగ్య నిమిత్తం ఖర్చులు పెరుగుతాయి.

**కుంభం** : ఉద్యోగస్తులకు కొత్తగా వచ్చిన అధికారులతో సత్సంబంధాలు నెలకొంటాయి. ఖర్చులు ఊహించినవి కావడంతో ఇబ్బందు లంతగా ఉండవు. ఉపాధ్యాయులు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కా రమవుతాయి.

**మీనం** : బ్యాంకు చెక్కులు ఇచ్చే విషయంలో పునరాలోచన మంచిది. కుటుంబీకుల మధ్య స్వల్ప విషయమే చిలికి చిలికి గాలి వానలా మారుతుంది. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

# అవినీతి నిర్మూలనకు ఐఐఎంతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం



అమరావతి : రాష్ట్రంలో అవినీతి నిర్మూలన దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. ప్రభుత్వ శాఖల్లో అవినీతి జరగడానికి ఆస్కారం ఉన్న అంశాలను అధ్యయనం చేసి, తగిన సూచనలు ఇవ్వడానికి ప్రతిష్టాత్మక ఐఐఎం (అహ్మదాబాద్)తో ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ఐఐఎం ప్రొఫెసర్ సుందరవల్లి నారాయణ స్వామి, ఏసీబీ చీఫ్ విశ్వజీత్‌లు ఒప్పందంపై సంతకాలు చేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి మూడో వారానికి నివేదిక సమర్పించాలని గడువు విధించారు. ఈ సందర్భంగా పరిపాలనలో పారదర్శకత, అవినీతి రహిత విధానాల కోసం ప్రభుత్వం ఇటీవల తీసుకున్న చర్యలను సీఎం ఈ సందర్భంగా ఐఐఎం ప్రతినిధులకు వివరించారు. గతంలో ఏపని కావాలన్నా ప్రజలు మండల కార్యాలయానికి వెళ్లేవారని, అక్కడ సకాలంలో పనులు కాకపోవడంతో అవినీతికి ఆస్కారం ఏర్పడిందన్నారు. దీనికి పరిష్కారంగా అధికార వికేంద్రీకరణ, పరిపాలనను గ్రామాలకు అందుబాటులో ఉంచడం, ప్రభుత్వ పథకాలను నేరుగా లబ్దిదారుల గడపకే చేర్చడం వంటి లక్ష్యాలను సాధించడానికి గ్రామ, వార్డు సచివాలయను ఏర్పాటు చేశామని వివరించారు. గతంలో మండలంలో జరిగే పనులు ఇప్పుడు గ్రామ స్థాయిలోనే జరుగుతాయని వెల్లడించారు. జనవరి 1 నుంచి ఇవి పూర్తి స్థాయిలో పనిచేస్తాయని, అందుకు కావాల్సిన కంప్యూటర్లు, ఇతర్రతా సామాగ్రి చేరుకుంటుందని పేర్కొన్నారు. గ్రామ సచివాలయాలతో ఎమ్మార్వో కార్యాలయం, కలెక్టరేట్, రాష్ట్ర స్థాయిలో సెక్రటేరియట్‌లు ఒక్క బటన్‌తో అనుసంధానం అవుతాయని వివరించారు. దీని కోసం ఐటీ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఈ అంశం కూడా పరిశీలించాలని ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. పేదలకు మంచి జరగాలనే ఉద్దేశ్యంతో అనర్హులు లబ్దిపొందకుండా ఇదంతా చేస్తున్నామని పునరుద్ఘాటించారు. ఐఐఎం ప్రొఫెసర్ సుబ్రమణ్యం మాట్లాడుతూ.. అవినీతి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో తమ పాత్ర ఉన్నందుకు సంతోషం వెలిబుచ్చారు. ఈ ఒప్పందం చేసుకోవడం తమ సంస్థకు లభిస్తున్న గౌరవంగా భావిస్తున్నామని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని, డీజీపీ గౌతం సవాంగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2564004

**CHANGE OF NAME**

We parents, Smt SMN ASHWINI, W/O. SMN KISHORE BABU, R/o Dno-55-43-2/8, Flat no-302, 4TH Floor, SRINIDHI Enclave, doctors colony, seethammadhara, Visakhapatnam-530013. Are changing our daughter name from "S MN RISHITHA" (Old Name) to **SMN RISHITHA VARMA** (New name). Hence fourth our daughter will be called as **SMN RISHITHA VARMA** for all purposes

**CHANGE OF NAME**

We parents, Smt. SMN ASHWINI, W/O. SMN KISHORE BABU, R/o Dno-55-43-2/8, Flat no-302, 4TH Floor, SRINIDHI Enclave, doctors colony, seethammadhara, Visakhapatnam-530013. Are changing our daughter name from "SMN RIKHITHA"(Old Name) to **SMN RIKHITHA VARMA** (New Name) Hence fourth our daughter will be called as **SMN RIKHITHA VARMA** for all purposes

**మహారాజశ్రీ పదకొండవ అదనపు జిల్లా కోర్టు, విశాఖపట్నం**
**I.A. 335/18**
**O.S.568/2012**

**Between:**
జి.ఉష & ఇతరులు ...పిటీషనర్స్/వాదులు
మరియు
జి.వి.ఆర్.ఎమ్.బి.త్రినాథ్ మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

6వ ప్రతివాది
శ్రీ వల్లపనేని శ్రీను,
S/o. లేటు బొజ్జయ్య
మేనేజింగ్ పార్ట్‌నర్ ఆఫ్ అభిరాం హోల్డింగ్స్,
MIG II, 41-G1
విశ్వేశ్వర నగర్,
విశాఖపట్నం- 530026.

పైన ఉదహరించిన **IA 335/2018 OS 568/2012** ఆరవ ప్రతివాదిగా వున్నారు. ఇదివరలో ఎన్ని నోటీసులు పంపించినను స్పందించనందున శ్రీ కోర్టు వారు పేపరు పబ్లికేషన్ వేయుటకు ఆర్డర్ వేసినారు. కోర్టు వాయిదా **06-12-2019**న కోర్టుకు గం.10-30 ని॥ హాజరు కాగలరు. హాజరు కాని ఎడల పైదావాలో మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
**R.Krishna Murthy,**
**L.S.Naidu,**
**Advocates,**
**Prakash Rao peta,**
**Beside Peter England,**
**Visakhapatnam-20.**

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వరస్వామి వారి చక్రస్నానం

ఎస్.రాయవరం : అంగరంగ వైభవంగా వెంకటేశ్వరస్వామి వారి చక్రస్నానం మండలం కేంద్రమైన గురజాడ గ్రామం ఎస్.రాయవరంలో వెంకటేశ్వరస్వామి వార్షికోత్సవంలో భాగంగా స్వామి శ్రీశ్రీశ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వైభవ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చక్రస్నానం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారికి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## రేషన్ కార్డులు ప్రమాణాలు, ఆదాయం 18 వేలుకు పెంచాలని సీపీయం డిమాండ్

చీడికాడ : రేషన్ కార్డులు ప్రమాణాలు, ఆదాయం 18 వేలుకు పెంచాలని, సంక్షేమ పథకాలు భూములు అమ్మకాన్ని వెనుకకు తీసుకోవాలని, సిపిఎం డిమాండ్ చేసింది ,గురువారం చీడికాడ లో విలేకర్లుతో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న మండల కార్యదర్శి రొంగలిదేమునాయుడు, గిరిజన సంఘం, నాయకులు ఇ.నరసింహ మూర్తి మట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం, రేషన్ కార్డులు కోసం విడుదల చేసిన మార్గదర్శసూత్రాలు, ఉన్నకార్డులు ఊడబీకెవిదంగా ఉన్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాలకు పదివేలు, పట్టణ ప్రాంతాల్లో 12 వేలు నేలసరి అదాయం మించి ఉండకూడదని నిబంధనలు అభ్యంతర కరంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం పేదలకు అదాయాలు పెంచడం కోసం ,సంక్షేమ పథకాలు స్కీములు, అమలు చేస్తు అనేక పధాకాలు పెట్టి పదివేలు మించి అదాయం ఉండకూడదని చెప్పడం దారుణం అని పదివేలును,18 వేలుకు పెంచితే మంచిదని తెలిపారు. లేదంటే ఉన్నకార్డులు లే లక్షలాది మందికి, పోయేప్రమాదంఉందని తెలిపారు. అదేవిధంగా సంక్షేమ పథకాలు స్కీములు అమలు చేయడం కోసం, పనికొచ్చె భూములు భావి తరాలుకు పనికొచ్చె భూములు ను తెగనమ్మి రియల్ ఎస్టేట్ వ్యాపారం వ్యాపారం చేసుకునేందుకు పూనుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ అస్తుల ,భవిష్యత్తు తరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆనాడు స్వతంత్రం వచ్చిన తరువాత ,ఆస్తులు జాతీయం చేయడం జరుగుతుందని అటువంటి ఆస్తులు భూములు అమ్మకొని సొమ్ము చేసుకోవడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తహతహ లాడున్నాయని ఇది దేశానికి ప్రమాదం అని అన్నారు ,వెంటనే ప్రభుత్వం భూములు, అమ్మే ప్రయత్నంను ,రేషన్ కార్డులు నేలసరి అదాయం పదినుండి 18వేలుకు పెంచాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలు నుండి ప్రభుత్వానికి వ్యతిరేకత తప్పదని తెలిపారు.

## కాశీపట్నంలో ముగిసిన ట్రైకార్, బీసీ, యస్సీ ఇంటర్వ్యూలు


ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న ఏవివి కుమార్, కాశీ పట్నం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్ సురేష్


యస్టీ, యస్సీ ,బీసీ ,ఋణములు కొరకు ఇంటర్వ్యూలకు హాజరయిన అభ్యర్థులు

అనంతగిరి : అనంతగిరి మండలంలో కాశీపట్నం భారతీయస్టేట్ బ్యాంక్ పరిధిలో గల వివిధ కార్పొరేషన్ ద్వారా (ట్రైక్కర్) బీసీ యస్సీ కార్పోరేష న్ ద్వారా ఋణము నిమిత్తం ఇదివరలో ఆన్ లైన్ లోధరఖాస్తు చేసుకున్న ఎస్ సి, ఎస్టీ ,బీసీ అభ్యర్థులకు గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి కుమార్, బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్, సురేష్, ఏటీడబ్ల్యు సూర్య నారాయణ ఆద్వర్యములో కాశీ పట్నం పంచాయతీ కార్యాలయం ఆవరణంలో జరిగింది. మొత్తం 391 ధరకాస్తులకు గాను 369మంది అభ్యర్థులు ఇంట ర్వూకు హాజరైనట్టు ఎంపిడిఓ ఏవివి కుమార్ అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణరావు మండలస్థాయి అధికారులతో పాటు కాశీపట్నం పంచాయితీ కార్యదర్శి, రామస్వామి పాల్గొన్నారు.

## అంభేరుపురంలో ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవం

చోడవరం : మండలంలోని అంభేరుపురం గ్రామం రాయపురాజుపేట రోడ్డులో గల వీరబ్రహ్మం గారీ ఆలయంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంభ కళ్యాణ మహోత్సవం గురువారం భక్తి,శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అంభేరు పురం, గోవాడ దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వ ర్యంలో ఉదయం 11 గంటలకు కళ్యాణ మహో త్సవం జరిపించి, మధ్యాహ్నం భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు, గోవాడ, అంభేరుపురం, భోగాపురం, వెంకన్నపాలెం గ్రామాలకు చెందిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.


వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబల కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న స్థానికులు

## సాంప్రదాయ కళలకు జీవం పోద్దాం

- మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు



దేవరాపల్లి : అలనాటి సాంప్రదాయ కళలే నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని వైఎస్ఆర్ సీపీ నాయకులు మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కర్ రావు అన్నారు. బుధవారం రాత్రి స్థానిక రామాలయం వద్ద కమ్యూనిటీ హాల్ వద్ద గ్రామ పెద్దల సమావేశం జరిగింది. ఇటీవలే కోదండరామ యూత్ ఆధ్వర్యంలో గౌరీ పరమేశ్వర మహోత్సవాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలనాటి జానపద గీతాలు, నృత్యాలతో ఈ మహో త్సవాలు నిర్వహించినం దుకు గాను కోదండరామ యూత్ ఆధ్వ ర్యంలో జానపద నృత్యాలు, గీతాలు, పలు హాస్య సన్నివేశాలతో అందరి మనసులను రంజింప చేసే వారికి అల నాటి కలలు నేటికీ జ్ఞాపకం కలిగేలా చేసినటువంటి గీతా లాపన లకు వారిని గౌరవంగా సత్కరించి, వారికి ప్రోత్సాహక బహుమతులను అంద జేశారు. అనంతరం స్థానిక ఎస్ఐ పి నరసింహ మూర్తి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో డాన్స్ బేబీ డాన్స్ లు అంటూ యువత పరిగెడు తుంటే నేటి సమాజానికి నాటి కళలను గుర్తు చేసిన కోదండరామ్ యూత్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి సత్య నారాయణ, గాలి సత్యనారాయణ దేవరాపల్లి గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## జివియంసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

విశాఖపట్నం: జివియంసి ఎన్నికలకు త్వరలో జరగబోయే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలంతా సిద్ధంగా వుండా లని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. 15వవార్డు శ్రీనగర్ లోని పార్టీ కార్యాలయంలో నాయ కులు, కార్యకర్తలతో జివియంసి ఎన్నికలకు విధి విధానాలపై సమావేశాన్ని నిర్వ హించారు. ఎన్ని కల్లో తెలుగు దేశం పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి కె.వి.వి.నారాయణ రావు, కోన అప్పలరాజు, 15వవార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మి శివ ప్రసాద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావును పరామర్శించిన ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ


విశాఖడెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావును చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ గురువారం విశాఖలో మరామర్శించారు. ఇటీవల కొద్దిరోజుల నుంచి ఆడారి తులసీరావు అనారోగ్యంతో ఉండటంతో ధర్మశ్రీ అతనిని పరామర్శించారు. తులసీరావు కుమారుడు ఆడారి ఆనంద్‌ను ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యేతో పాటు డి.సి.ఎం.ఎస్, మాజీ ఛైర్మన్ మహాలక్ష్మి నాయుడు, రావికమతం వై.సిపి అధ్యక్షులు కంచిపాటి జగ్గారావు, గేదెల సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ప్రపంచ మత్స్యకార దినోత్సవంలో భాగంగా గ్రేటర్ విశాఖ 24వ వార్డులో బెహరా జనార్ధనరావు ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ జోన్-3 టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్ బెహరా వెంకట రత్నం ఆధ్వర్యంలో శీమంతాలు వైభవోపేతంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జోన్-3 ఏపీడీ నాగమణి, వార్డు అధ్యక్షుడు సన్యాసిరావు, వార్డు సెక్రటరీలు రాజు, రామకష్ణ, నాగేశ్వరరావు, ఆర్‌పీలు పాల్గొన్నారు.**



## ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశం హర్షణీయం

### జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతారాం




అనకాపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం తప్పని సరి చేస్తూ జిఓ విడుదల చేయడం అభినందనీయమ ని జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతా రాం అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులకు ఇంగ్లీషు విద్య అవసరమే అని ప్రస్తుతం డిజిటల్ యుగంలో బయట ప్రపంచానికి విద్యార్థులు పరిచయం అవ్వాలంటే ఇంగ్లీషు తో పాటు ఇతర భాషలు పై పట్టు ఉండాల్సిందే అన్నారు. అయితే ప్రస్తుతం మనం చాలా ప్రాంతాల్లో చూస్తున్న బాధాకర అంశం, కొంతమంది విద్యార్థులు తెలుగు రాయడం కానీ చదవలేకపోవడం గాని చూస్తున్నామని, కొన్ని పదాలకు వారికి అర్థాలు కూడా తెలియక పోవడం మనం గమనించాలి అని, దీనికి కారణం కార్పొరేట్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం రుద్దడం వలన ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. తెలుగు భాష పట్ల కనీసం అవగాహన కూడా లేకుండా ఉన్నార ని వాపోయారు. ఆంగ్ల మాధ్యమం పై సరైన అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పించి ఆంగ్లంతో పాటు తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేసేలా తరగతులు నిర్వహించాలన్నారు. తెలుగు స్పష్టంగా చదవడం, రాయడం, తెలుగు పదాలు వాటి అర్థాలు తెలిసేలా పిల్ల ల కు శిక్షణ ఇవ్వాలని ఇంగ్లీషు మీడియం తో పాటు తెలుగు భాష కు కు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం ఇలా చేస్తే ప్రభుత పాఠశాల లో చదివే నిరుపేద విద్యార్థు లు తెలుగు తో పాటు ఇంగ్లీష్ కూడా అనర్గళంగా మాట్లాడి ప్రపంచంలో ముందుంటారని అన్నారు. ఈ నిర్ణయాన్ని స్వాగతించారు కొంతమంది రాజకీయ నాయకులు వ్యతిరేకించడం దారుణమని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## రామేశ్వరం శ్మశానవాటిక ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి భేష్ హర్షం వ్యక్తం చేసిన రాజకీయ పార్టీలు



కాకినాడ/పెదపూడి : తూర్పుగోదావరి జిల్లా పెదపూడి మండ లం రామేశ్వరంలో గ్రామస్థులంతా శ్మశాన వాటికను ఏర్పాటు చేయాలని అనపర్తి ఎమ్మెల్యే డా.సత్తి సూర్య నారాయణ రెడ్డిని కోరడటంతో శ్మశాన వాటికకు స్థలం కేటాయింపుతో పాటు శ్మశాన వాటిక నిర్మాణంకు నిధులును కేటాయించేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకోవడం అభినందనీయమని వైఎస్సార్ కాంగ్రెస్,తెలుగు దేశం, జనసేన పార్టీలకు చెందిన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం పెదపూడి మండలం రామేశ్వరంలోని గ్రంధాలయం వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ కొటికల పూడి చినబాబు ఆధ్వర్యంలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కొటికలపూడి సత్తిబాబు, జిల్లా తెదేపా నాయకుడు అన్యం వెంకన్న, జనసేన నాయకులు కొటికలపూడి విష్ణు, గ్రామ పెద్దలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. కొన్ని దశాబ్దాల కాలం నుండి రామేశ్వరం గ్రామంలో శ్మశాన వాటిక లేదన్నారు సూర్యనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు.

## మత్స్యకారుల ఆత్మ బంధువు సీఎం జగన్ మోహన్ రెడ్డి

### ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తి రాజు



అచ్యుతాపురం : మత్స్యకారుల కష్టాలను తీర్చడానికి సీఎం జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ మత్స్యకార భరోసా పథకాన్ని అమలు చేసి మత్స్యకారులకు ఆత్మ బంధువు అయ్యాడని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు రాజు) అన్నారు. గురువారం మత్స్యకార గ్రామమైన పూడిమడకలో ఘనంగా నిర్వహించిన ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలలో పాల్గొని మాట్లాడారు . అర్హులైన మత్స్యకారులందరికి వేట నిషేద భృతి రూ .10 వేలు బ్యాంక్ ఖాతాలలో నేరుగా జమవుతుందన్నారు. లీటరు డీజిల్ పై రూ .9 , సముద్రంలోకి వేటకు వెళ్ళి ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి ఇకనుంచి 10 లక్షలు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు , అధికారులు , మత్స్యకారులు పాల్గొన్నారు.

# మణిభూషణ్‌కు కార్తీక సమారాధన సత్కారం



విశాఖపట్నం: సీతమ్మదార హెచ్‌బి కాలనీ నందు గల ప్రజాపిత బ్రహ్మ కుమారి విశ్వవిద్యాలయం తరపున కార్తీక సమారాధన కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీశ్రీశ్రీ స్వామి స్వరూపానందేంద్ర సరస్వతి, శారదా పీఠం వారి అమృత భాషణం లో భాగంగా ఎంతో మంది భక్తులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో స్వామి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారు భక్తి మార్గాన్ని జ్ఞానయోగం భగవద్గీతను తెలిపి ఆధ్యాత్మిక భక్తి మార్గాన్ని ప్రబోధించారు. ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సత్కారం లో భాగంగా నగరానికి చెందిన ప్రముఖ ఫిలిం డైరెక్టర్ మణి భూషణ్ కుమార్ వారు చేస్తున్న టెంపుల్ టూరి జంలో నిర్మిస్తున్న దేవాలయ దర్శన అనేక డిజిటల్ చిత్రాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. వారి సేవ మరియు తన విశిష్ట కార్యక్రమానికి గాను బ్రహ్మ కుమారి సంస్థ రాజా యోగిని బి.రామేశ్వరి చేతుల మీదగా మరియు పెద్దల సమక్షంలో మణి భూషణ్‌కి ఆత్మీయ సత్కారం చేసి అభినందించారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఎందరికో స్ఫూర్తి అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మి భార్గవి మరియ ఆత్మీయులు శుభాకాంక్షలు తెలియజేశారు.



బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వారు ఏర్పాటు చేసిన కార్తీక మాసోత్సవాలలో పాల్గొనేందుకు విచ్చేసిన విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారి సమక్షంలో దుర్గాదేవి విశిష్టతను చాటిచెప్పే సాస్త్రీయ నృత్యాన్ని ప్రదర్శిస్తున్న స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ విద్యార్థిని కుమారి నేహఅక్షయ . అనంతరం చిన్నారి నేహఅక్షయను ఆశీర్వదించిన శ్రీచరణులు

# ధృవికా ఆర్యనాకు బెస్ట్ వెస్టర్న్ డాన్సర్ పురస్కారం



విశాఖపట్నం: ఏక్టివ్ 24×7 మీడియా నిర్వహించిన ఎక్సలెంస్ అవార్డ్సు కార్యక్రమం హోటల్ సీగ్రీన్ -బీచ్‌రోడ్డు లో జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారి ఎల్. ధృవికా ఆర్యనాకు బెస్ట్ వెస్టర్న్ డాన్సర్ పుర స్కారం లభించింది. చిన్నారి ఇంతకు ముందు ఇండియర్ ఆర్ట్ టాలెంట్ సెర్క్ వెస్టర్న్ డాన్స్‌లో పురస్కారం లభించింది. చిన్నారి ఇంతకుముందు ఇండియన్ ఆర్ట్ టాలెంట్ సెర్క్ వెస్టర్న్ డాన్స్‌లో ప్రధమ బహుమతి, మిరాకిల్ టాలెంట్ వారు నందు మొదటి బహుమతి, సేవ్ గర్ల్ చైల్డ్ కార్యక్రమంలో ప్రధమ బహుమతి, మిస్ అండ్ మిస్టర్ మంచ్‌కిన్ ఇంటర్నేషనల్ చైల్డ్ మోడలింగ్‌లో ఉత్తీర్ణత, జాతీయ స్థాయిలో లిటిల్ మిస్ & మిస్టర్ ఇండియా ఇంటర్ నేషనల్ జెజె యంట్‌కు అర్హత, డి.వాలెంటినా కాలెండర్‌లో లిటిల్ మోడల్ ఎర్త్ వంటి పోటీలలో అర్హత సంపాదించింది. ఈ కార్యక్రమంలో వియంఆర్‌డిఎ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, అరకు ఎంపీ అనిత చిన్నారిని సత్కరించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

## చోడవరంలో వైయస్సార్ నవశకం కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



చోడవరంలో నవశకం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం పట్టణంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం నిర్వహించిన వై.యస్సార్ నవశకం కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా అన్ని చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. గ్రామ సచివాలయ అధికారులు, వార్డు వాలెంటీర్ల ద్వారా మరింత ప్రతిష్టాత్మకంగా పథకాలు లబ్దిదారులకు చేరనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రవికుమార్, ఎం.పి.డి.వో దుర్గా శ్యామ్ సుందర్, పంచాయతీ ఈవో లోవరాజు, వై.సి.పి నాయకులు ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపేటలో పర్యటించిన జెడ్‌సి

## వార్డులలో పర్యటించిన జోనల్ కమిషనర్



అనకాపల్లి : అనకాపల్లి పట్టణం లక్ష్మీదేవి పేట 3,4 వార్డులలో గురువారం జోనల్ కమీషనర్ శ్రీరామ మూర్తి పర్యటించారు. ఆయనతోపాటు ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ ఈశ్వరరావు, మహేష్ ఎలెక్ట్రికల్ లైన్ ఇన్స్పెక్టర్, సేనటరీ సెక్షన్, తో పాటుగా వార్డ్ వాలెంటీర్లు, గ్రామ పెద్దలు, వైసీపీ యువజన అధ్యక్షుడు జాజుల రమేష్, రాయవరపు జోగి రాజు, రేబాక రవి, పర్యటించడం జరిగింది. వార్డులలో ముఖ్య సమస్య మంచినీటి సరఫరా సమంగా జరగటం లేదనీ.కోలాయి రాకపోయినా పన్నులు వేస్తున్నారు అని, తొలగించమనీ అధి కారులకు ఎన్నిసార్లు పట్టించుకోకుండం లేదనీ లక్ష్మీదేవి పేట గ్రామస్తులు శ్రీరాంమూర్తి ద ృష్టి కి తీసుకురావడం జరిగింది. అక్కడక్కడ పారిశుధ్య సమస్యలు, మినీ వాటర్ ట్యాంకు సమస్యలను పరిష్కరించమనీ అధికారులను కమిషనర్ ఆదేశించారు.

# అంతర కళాశాల బాలికల బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో

## సమత కళాశాల విజయభేరీ



విశాఖపట్నం : అంతర కళాశాల బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో సమత కళాశాల హవా కొనసాగింది. బాలికల విభాగంలో సమత ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ఈ పోటీలలో ప్రగతి కళాశాల కొత్తవలస ద్వితీయ స్థానం, గవర్నమెంట్ మహిళ డిగ్రీ కళాశాల విశాఖపట్నం త ృతీయ స్థానం సాధించాయి. ఈ కార్య క్రమంలో ఏయు రిజిస్టర్ ప్రొఫెసర్ వి. కృష్ణమోహన్ మాట్లాడుతూ, ఈనాటి బాలికలు, బాలురతో పాటు సమానంగా పోటీలలో పాల్గొనడం విజేతగా నిలవడం రానున్న యూని వర్సిటీ పోటీలలో ఏయూ తరపున పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. మరియు ఏయూ పోటీలలో బంగారు పతకం సాధించిన వారికి క్యాష్ ప్రైజ్ ఉంటుందని, రానున్న పరీక్షలలో స్పోర్ట్స్ పర్సంటేజ్ కింద కొన్ని మార్కులు కేటాయిస్తామని అన్నారు. అనంతరం విద్యార్థులకు ట్రోఫీలు అందజేశారు.

ఈ కార్యక్రమానికి ఎన్. విజయ మోహన్, ఎస్. విజయ రవీంద్ర, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు మత్స్యకార భరోసా రూ.10 వేలు

## రాష్ట్ర రహదారులు, భవనాల శాఖా మంత్రి ధర్మాన క్రిష్ణ దాస్



శ్రీకాకుళం : వజ్రపు కొత్తూరు మండలం మెట్టూరులో ప్రపంచ మత్స్యకార దినోత్సవం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర రహదారులు, భవనాల శాఖా మంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రహదారులు, భవనాల శాఖా మంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ మాట్లాడుతూ వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు యిస్తున్న భృతిని మత్స్యకార భరోసా కార్యక్రమం ద్వారా రూ.10 వేలు యివ్వడం జగుతుందన్నారు. గతంలో రూ.4 వేలు ఉండగా ఇప్పుడు ముఖ్యమంత్రి 10 వేలు చేయడం జరిగిందన్నారు. వేట నిషేధ భృతి మత్స్యకార భరోసా క్రింద రూ.13.25 కోట్లు జిల్లా మత్స్యకారులకు ఖాతాల్లో జమ చేసారని తెలిపారు. డీజిల్ పై రాయితీని రూ.9 ఇచ్చుటకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఆక్వా రైతులకు రూ.1.50 పైసలకే యూనిట్ విద్యుత్తు సరఫరా చేస్తున్నామని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. మత్స్యకార భరోసా జమ అయినట్లుగా ఫోన్ లో మెసేజ్ లు రాగానే వారికి వచ్చిన మెసేజ్ ను లబ్ధిదారులు ఆనందంతో మంత్రికి, సభకు చూపించారు.

శాసన సభ్యులు డా.సీదిరి అప్పల రాజు మాట్లాడుతూ 6 మత్స్యకార కులాలు ఉన్నాయి. అగ్ని కుల క్షత్రియులు ఉద్దానం తోటల్లో పనిచేస్తున్నారు. కెవిటిలు వలసలు వెళుతున్నారు. కంద్ర, నెయ్యల వర్గం చెరువులు, వాగుల్లో చేపల వేట అనుకూలంగా లేక వలసలు వెళుతున్నారు. అన్ని వర్గాల మత్స్యకారుల అ బి. వ ృ ద్ధ ి ప్రణాళికలు తయారు చేసామని తెలిపారు. పలాసలో కిడ్నీ పరిశోధన కేంద్రం శంకుస్థాపన చేసారని, మత్స్యకారులకు ప్రయోజనం కలుగుటకు మంచి నీళ్ల పేట వద్ద జెట్టి నిర్మాణం, ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. వేట నిషేధ కాలంలో భృతి రూ.10 వేలకు పెంచుతూ మత్స్యకార భరోసా కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఈ రోజు ప్రారంభం చేసారని చెప్పారు. జిల్లాలో 11 వేల మందికి. నియోజకవర్గంలో 2 వేల మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరిందని శాసనసభ్యులు తెలిపారు. మత్స్యకారులకు 9 రూపాయల వరకు డీజిల్ రాయితీ, మత్స్యకారులు వేట సమయంలో మరణిస్తే నష్టపరిహారం క్రింద రూ.10 లక్షలు, రొయ్యల రైతులకు రాయితీపై విద్యుత్తు, పడవలను రాయితీపై కల్పించుటకు , మత్స్యకారులకు అత్యవసరం కానున్న కోల్డ్ స్టోరేజ్ లను ఏర్పాటు చేయుటకు, 50 సంవత్సరాల వయస్సు దాటిన మత్స్యకారులకు పింఛను ఇచ్చుటకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాలలో గల కంద్ర వర్గాన్ని బిసి - డి నుండి బిసి -ఏ లోకి మార్చాలని కోరారు. భావనపాడు పై ప్రత్యేక కృషి చేయాలని,

15 నుండి 20 కిలోమీటర్లకు ఒక మినీ జెట్టి ఏర్పాటుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆల్చిప్పలు, పీతల పెంపకానికి మన తీరం అనువుగా ఉంటుందనీ, వాటి సాగుకు చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు.

జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ మత్స్యకారులకు వాతావరణానికి మధ్య సంబంధం ఉంటుందని, వారు నిత్యం వాతావరణంతో పోరాటం చేస్తారని తెలిపారు. మత్స్యకారులు ఎక్కువ ఒడిదుడుకులకు గురి అగుతారన్నారు. జిల్లాలో ఒక్క మెఖనైజ్డు బోటు కూడా లేదని అన్నారు. తూతికూడిలో జరిగిన ప్రమాదంలో మన జిల్లా మత్స్యకారులు ఉన్నారని తెలిపారు. బ్రతుకు తెరువు పూర్తి స్థాయిలో లేక మత్స్యకారులు వలసలు వెడుతున్నారని కలెక్టరు తెలిపారు. తితిలిలో ఇల్లు నష్టపోయిన వారికి 10 వేల ఇళ్ళు కేటాయింపు కేటాయించామని, ఇళ్ళ నిర్మాణానికి అదనంగా రూ.1.50 లక్షలు ఇవ్వాలని ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామన్నారు. జిల్లాలో 3100 నాన్ మోటరైజ్డ్ బోట్లు ఉన్నాయని, వీరికి డీప్ సీ ఫిషింగ్ లో శిక్షణ ఇప్పిస్తామని ఆయన తెలిపారు.

ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు మత్స్యకారులకు చక్కగా అందుటకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు తెలిపారు. మత్స్య శాఖ జె డి డా.వివి కృష్ణ మూర్తి మాట్లాడుతూ జిల్లాలో 104 మత్స్యకార గ్రామాలు ఉన్నాయని, 1.45 లక్షల మంది మత్స్యకార జనాభా ఉన్నారన్నారు. 45 వేల మంది సముద్రంలో వేటకు వెళతారని, 10 వేల మంది వరకు చెరువుల్లో వేట సాగిస్తున్నారన్నారు.

రాష్ట్ర మత్స్యకార సంక్షేమ సంఘం అధ్యక్షులు సింగిడి సూరిబాబు మాట్లాడుతూ ఇన్ ల్యాండ్ మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. మత్స్యకార భరోసాను చెరువులలో వేటాడేవారికి కల్పించాలి. మత్స్యకారులను ఎస్.టీలలో చేర్చుటకు చర్యలు చేపట్టాలని కోరారు.

జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు కోనా నర్సింగరావు మాట్లాడుతూ మత్స్యకారులకు 90 శాతం రాయితీ ఇవ్వాలన్నారు. పాకిస్తాన్ జైల్ లో ఉన్న జిల్లా మత్స్యకారులను త్వరగా విడిపించాలని కోరారు.

ఈ సందర్భంగా మత్స్యకారుల జీవన విధానం తెలియజేసే సాంస్కృతిక కార్యక్రమాలను పల్లెసారధి గ్రామ కళాకారులు ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఐ కిశోర్, డా కిల్లి కృపారాణి, పేరాడ తిలక్, తమ్మినేని చిరంజీవి నాగ్, నర్తు నరేంద్ర,కోమర దేవ రాజు, అంబటి ఆనంద్, మత్స్యకార సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులను అడవినుంచి దూరం చేయొద్దు

## రాష్ట్ర కమిటీ సభ్యుడు కిలో సురేంద్ర




అనంతగిరి: డిల్లీలో దేశవ్యాప్తంగా 20 గిరిజన సంఘాలు అడవి నుండి గిరిజనులకు దూరం చేయవద్దని గురువారం గిరిజన ప్రాంతంలో ఉన్న అడవులని ప్రయివేటు వ్యక్తులకు దారాదత్తము చేయవద్దని.కేంద్రంలో బీజేపీ తెస్తున్న నూతన అటవీ విధానం గిరిజనులకు అడవినుండి దూరం చేస్తుంది.గిరిజనుల అడవులు ప్రవేట్ వారికి అప్పగిస్తున్నా నూతన అటవీ విధానం రద్దు చెయ్యాలని,గత ఫిబ్రవరిలో కొంతమంది ఫారెస్ట్ అధికారులు మరియు పర్యావరణ వేత్తలు అటవిహక్కుల చట్టం వలన గిరిజనులకు అడవిభూములు పట్టాలు ఇవ్వడం వలన అడవినష్టం జరుగుతుందని.వన్యప్రాణులు నష్టం కలుగుతోందని సుప్రీంకోర్టు కు వెళ్లారు.గత ఫిబ్రవరిలో అడవిలో ఏ పట్టాలు లేని వారు ఉండరాదని ఏ ఆధారం లేని వారు వెంటనే అడవినుండి ఖాళీ చేయాలని రాష్ట్ర బ్రభుత్వాలకు సుప్రీంకోర్టు అదేశాలిచ్చింది. దీనివలన దేశవ్యాప్తంగా 23 లక్షల మంది గిరిజనులు అడవినుండి దూరం అవుతారు ఆంధ్రప్రదేశ్ లో 70 వేలు,పాడేరు ఏజెన్సీలో సుమారు 10 వేళా మంది గిరిజనులకు అడవిలో ఏఆధారం లేకుండా ఉంటున్నారని అడవినుండి కాలీ చెయ్యాలని నోటీసులు ఇచ్చియున్నారు.దీనిని వ్యతిరేకిస్తూ గిరిజనసంగం సుప్రీంకోర్టు కు పిటిషన్ పెట్టడమైనది.దీనిని పరిశీలించి కోర్టు తాత్కాలికంగా స్టే ఇచ్చింది.ఈకేసుపై ఫైనల్ విచారణ నవెంబర్ 26 న తీర్పు ఇవ్వనుంది.కేంద్రము జోక్యం చేసుకుని గిరిజనులకు రక్షణగా ఆర్డినెన్సు తెచ్చి గిరిజనులను రక్షించాలని సుప్రీంకోర్టు కు గిరిజనుల న్యాయమైన డిమాండ్ వినబడేవిదంగా ఈరోజు ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద దేశవ్యాప్తంగా 20 గిరిజన సంఘాలు 20 రాష్ట్రాల నుండి వేలాది మంది గిరిజనులను సమీకరించి ధర్నా చేస్తుంది.పాడేరు నుండి ధర్నాకి 10 మంది గిరిజనసంఘం నాయకులు హాజరైనారు.

# బంగ్లాదేశ్‌లో అరెస్ట్ కాబడ్డ మత్స్యకారులను స్వదేశానికి రప్పించండి

## -కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డిని కోరిన విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ



న్యూ ఢిల్లీ : కుటుంబ పోషణకై పొట్టచేతపట్టుకుని , సముద్రం లో వేటకి వెళ్లి, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కోస్ట్ గార్డ్ లకు చిక్కి అరెస్ట్ కాబడిన విశాఖ లో స్థిరపడ్డ ఎనిమిది మంది మత్స్య కారులను విడుదల చేయాలని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ గారు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. ఈ మేరకు నేడు ఢిల్లీ లో ఆయన్ని కలిసి ఈ విషయంపై వ్యక్తిగతంగా కలిసి మాట్లాడారు.. ఈ సందర్భంగా మాట్లాడిన విశాఖ ఎంపీ ఎంవీవీ విజయనగరం తిప్పలవలస ప్రాంతవాసులై ,విశాఖ స్థిరపడ్డ ఎనిమిది మంది స్థానిక మత్యకారులు జీవనాధారానికై సెప్టెంబర్ నెలలో పశ్చిమ బెంగాల్ లో అమృత బోట్ లో చేపలవేటకు వెళ్లి,పొరపాటున ఇండో -బంగ్లా సరిహద్దుకు చేరుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ కోస్ట్ గార్డ్ దిఘా పోర్ట్ వద్ద వీరిని అక్టోబర్ రెండో తేదీన అరెస్ట్ చేశారని అన్నారు. ఈ విషయంపై బాధితుల బంధువులు తనను పలుమార్లు కలిసి గోడు వెళ్లిబుచ్చు కున్నారన్నారు.ఈ విషయం పై తక్షణ స్పందన తెలియజేసి వీలైనంత త్వరగా వారిని స్వస్థలానికి రప్పించాలని కోరామన్నారు.

# సత్యదేవుడ్ని దర్శించిన ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మెన్ కారెం.శివాజీ



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ ఛైర్మెన్ కారెం.శివాజీ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో వి.త్రినాధరావు ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఈవో శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు. ఈ సందర్భంగా అన్నవరం విచ్చేసిన ఆయనను స్థానిక దళిత నాయకులు రాజాల.చిట్టిబాబు, నరమర్ల.మధుబాబు,శెట్టిబత్తుల.కుమార్ రాజా,రాయి.శ్రీనివాస్ తదితరులు కలసి అన్నవరం దేవస్థానంలో సుదీర్గ కాలముగా ఎస్సీ,ఎస్టీ తెగలకు చెందిన బ్యాగ్ లాగ్ పోస్టులు భర్తీ చేయుట లేదని,అదే విధంగా దేవస్థానంకు అను సంధానంగా ఉన్న డిగ్రీ కాలేజీ, జూనియర్ కాలేజీ,హాస్పిటల్ నందు కూడా ఎస్సీ,ఎస్టీ తెగలకు చెందిన పోస్టులు భర్తీ చేయుట లేదని కావున శ్రీవారు దయతలచి తక్షణమే ఎస్సీ,ఎస్టీ తెగలకు చెందిన పోస్టులను భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

# అనిశెట్టి సేవలు అభినందనీయం: సిఐ మురళీకృష్ణ



కాకినాడ రూరల్: జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సేవాకార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కాకినాడ రూరల్ సిఐ మురళీకృష్ణ అన్నారు.కాకినాడ గ్రామీణ తూరంగి స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు ,బంగారం, వెండి వర్తక సంఘ అధ్యక్షులు అనిశెట్టి రామకృష్ణ 50వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిధిగా సిఐమురళీకృష్ణ విచ్చేసారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదిన వేడుకలు,పెండ్లి రోజు తదితర ప్రాముఖ్యమైన రోజులను పురస్కరి ంచుకొని సేవా కార్యక్రమాలు చేపట్టాని ఆయన కోరారు.అనంతర అనిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ ప్రతీ ఏటా తన జన్మదిన వేడుకలను పురస్కరించు కొని సమాజ హితం కోసం సేవాకార్యక్రమాలు నిర్వహిచడం జరుగుతంద న్నారు. ఈసందర్భంగా పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటారు.అలాగే నిరుపేదలకు వస్త్రాలు పంపిణీ చేసారు. ముందుగా దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి దుర్గమ్మకు పుష్పాలంకరణ చేసారు. అన్నవితరణ చేసారు.ఈ కార్యక్రమంలో ఎస్సై నాగార్జునరాజు,అనిశెట్టి రామకృష్ణ(రాము), కుటుంబ సభ్యులు మాజీ సర్పంచ్ అడ్డూరి ఫణీ, వైఎస్సార్ సీపీ అధ్యక్షులు జగడం శ్రీహరి బీసీ నాయకులు పంపన రామకృష్ణ ఐఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు సబ్బతి ఫణేశ్వరరావు , నేమాం పెదబాబు,కాకినాడ వెండి బంగారం వర్తక సంఘ సభ్యులు ,పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని అనిశెట్టి రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# 23న ఆదిత్య ఫార్మసీకళాశాలల జాతీయస్థాయి సదస్సు



గండేపల్లి : సూరంపాలెం ఆదిత్య విద్యాప్రాంగణంలో గల ఆదిత్య ఫార్మసీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఫార్మసీ వారోత్సవాలలో భాగంగా నవంబ ెర23న (శనివారం) ''ఇండోజినోస్ టాక్సిన్స్ ఆస్ డిసీస్ఇనీషి ఏటింగ్ ఈవెంట్స్, ఏ న్యూ పారడైజ్మ్‌షిఫ్ట్''అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సు ఫార్మా ఫిరంజర్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఆదిత్య ఫార్మసీ కళాశాలల డైరెక్టర్ డా.కె.రవిశంకర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి పాల్గొంటారని,అతిధులుగా ఆదిత్య విద్యాసంస్థల వైస్ఛైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డి,సెక్రటరీ ఎన్.కృష్ణ దీపక్ రెడ్డి,పాల్గొంటారని కార్యక్రమాల ఆర్గనైజింగ్ డైరెక్టర్‌గా ఆదిత్య కాలేజీ ఆఫ్ ఫార్మసి ప్రిన్సిపాల్ డా. కె.రవిశంకర్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆదిత్య ఫార్మసీ కళాశాల డా.వి.రవిశంకర్ విశిష్ట అతిధిగా బెంగుళూరు రిజెన్ బయోసైన్స్ ప్రైవేట్ లిమిటెడ్సిఈ.ఓ,డా.సుబ్రహ్మణ్యం వంగల పాల్గొన టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిష్ణాతులచే చర్చా గోష్టి,పేపర్ ప్రజంటేషన్స్, క్విజ్, ఫెటే, లక్కీడ్రా.సాంస్క ృతిక కార్యక్రమాలు ఉంటాయని డా.కె.రవిశంకర్ తెలిపారు. కార్యక్రమాలలో పాల్గొనడానికి ఇప్పటివరకు శ్రీకాకుళం, విశాఖపట్నం, వెస్ట్ గోదావరి, కృష్ణా, గుంటూరు, చిత్తూరు జిల్లాలకు చెందిన కళాశాలల నుండి సుమారు 400మంది విద్యార్థులు రిజిస్టర్ అయ్యారని ఇతర జిల్లాల నుండివచ్చేవిద్యార్థులకు భోజనం, వసతి, తదితర అన్ని ఏర్పాట్లు చేయడంజరిగిందని తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## ఘనంగా విశాఖ అన్నదాత చలమయ్య జన్మదిన వేడుకలు



విశాఖపట్నం: డాబాగార్డెన్స్ ప్రేమసమాజం ఆడిటోరియంలో చల్మాజి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా దివంగత మట్టపల్లి చలమయ్య 97వ పుట్టినరోజును పురస్కరించుకొని వివిధ సాంస్కృతిక పోటీలను నిర్వహించినాము. ఆ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం నిర్వహించ డమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రేమసమాజం ఉపాధ్యక్షులు బుద్ధశివాజి హాజరైనారు. అనంతరం ఆయన విద్యార్థినీ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి భావిభారత పౌరులుగా నిలవాలన్నారు. దివంగత మట్టపల్లి చలమయ్య నిర్విరామంగా తన జీవితకాలమంతా అన్నప్రసాద వితరణ చేసి విశాఖ అన్నదాతగా పేరుగాంచారని పేర్కొన్నారు. చల్మాజి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మట్టపల్లి హనుమంతురావు మాట్లాడుతూ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. దీనిలోభాగంగానే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి మేధాశక్తిని పెంపొందించుకొని ఉత్తమ విద్యార్థులుగా రాణించాలన్నారు.

ఈ కార్యక్రమంలో చల్మాజి చారి టబుల్ ట్రస్ట్ సభ్యులు ఎం.సత్యనారాయణ, ఎం.విశ్వేశ్వరరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్, ప్రేమ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు కె.రామలక్ష్మి, పి.కృష్ణారావు, అధ్యాపకులు, సిబ్బంది, ప్రేమసమాజం సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అతిథుల చేతులమీదుగా విద్యార్థులకు బహుమతులనం దజేయడం జరిగింది.

# అంబేద్కర్,బాబూ జగజ్జీవన రామ్ విగ్రహాలకు నివాళులు అర్పించిన వరుపుల.రాజా



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు గల ఎస్సీ మాదిగ పేట నందు నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు మాజీ డీసీసీబీ ఛైర్మెన్ వరుపుల. రాజా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పలివెల.సతీష్, రాజాల.చిట్టిబాబు,మెరపల.నరసయ్య మరియు మాదిగ పేట యూత్ ప్రెసిడెంట్ గంపల.లోవరాజు,గంపల.రాజేష్, పలివెల. కామరాజు, రాంబాబు,ఇండుగపల్లి.కుమార్,పలివెల.పెద్ద తలుపులు, గంపల.గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సక్రమంగా నీరు సేవించాలి : సత్యాస్కాన్ అధినేత డా॥ కాదా

## పీఆర్‌జీ పాఠశాలలో వాటర్‌బెల్ ప్రారంభం





కాకినాడ : పాఠశాల విద్యార్థి నులు సక్రమంగా మంచినీటిని సేవించికపోవడంవల్ల అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని దానికోసమే వాటర్ బెల్ అనే వినూత్న ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని సత్యాస్కాన్ అధినేత కాదా వెంకటరమణ అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ హ్యాపీస్కూల్ ప్రాజెక్టు నిర్వహిస్తున్న పి.ఆర్.బాలికోన్నత పాఠశాలలో గురువారం ఉదయం వాటర్ బెల్ కార్యక్రమాన్ని డా॥కాదా.వెంకటరమణ లాంఛనంగా ప్రారంభించారు అనతంరం విద్యార్థినులను ఉద్దేశించి డా. వెంకటన రమణ మాటట్లాడుతూ మంచినీరును క్రమం తప్పకుండా సేవించాలని, మంచినీరు తాగడంద్వారా వాష్‌రూమ్‌కు వెళ్ళాలన్న భావనతో తీసుకోకపోవడంతో కిడ్నీ సమస్యలు చర్మవ్యాధి, కడుపునొప్పి ఇలా అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుందని చెప్పారు.కేరళాలో ఈ సమస్య అధికంగా రావడంతో ప్రత్యేక పరిశోధనా కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా విద్యార్థినులు మంచినీరు తీసుకోకపోవడంవల్ల యురినరి సమస్యలు అధికంగా వస్తున్నట్లు గుర్తించారని దాన్ని నివారించేందుకే వాటర్ బెల్ కార్యక్రమాన్ని పాఠశాలలో ప్రవేశ పెట్టారని అది విజయ వంతం అవ్వడంతో అన్ని రాష్ట్రాలు ఈ కొత్త ఆరోగ్య విధానాన్ని అమలు చేస్తున్నారని గుర్తుచేసారు. పాఠశాల సమయంలో రోజుకు మూడుసార్లు వాటర్ బెల్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థినులు తప్పకుండా మంచినీరు సేవించేలా చర్యలు తీసుకోవడమేకాక ఈ పాఠశాలలో వాష్‌రూమ్‌లన్ని ఆధునీకరించి అందుబాటులోకి రోటరీ గోల్డెన్ జూబ్లీ తీసుకురావడం ఒక వరంగా ఆయన కొనియాడారు. శరీరంలో నీటి పరిమాణం సక్రమంగా లేకపోతే చిరాకు పడ్డం, ఆలోచన తగ్గిపోవడం ఏకాగ్రత లేకపోవడం తొందరగా అలిసిపోవడం పోషకాల శక్తి క్రమంగా క్షీణించడంతో పాటు శరీరం క్షీణిస్తునట్లుగా కనిపిస్తుందని ఆయన వివరించారు. ఆడపిల్లలు ముఖ్యంగా యురినరి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎటువంటి మొహమాటాలకు పోకుండా నీరుని క్రమంతప్పకుండా సేవించాలని చెప్పారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ వాటర్ బెల్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుకు రావడం అభినందనీయమని చెబుతూ విద్యార్థినులు రోజుకు కనీసం మూడులీటర్ల నీళ్ళు సేవించాలని భోజనం మధ్యలోను చివర నీటిని తాగరాదన్న అంశంపై జరుగుతున్న వాదనను ఆయన తోసుపుచ్చుతూ నీటి అవసరం ఎప్పుడు వస్తే అప్పుడు సేవించడం మంచిదని ఆయన చెప్పారు. క్రీడలలో పాల్గొనే విద్యార్థులు నీటిని మరికాస్త ఎక్కువగా సేవించాలని సూచించారు.

ప్రముఖ న్యాయవాది టి. చంద్రశేఖర్ (చందు) స్పాన్సర్‌చేసిన నాణ్యతతోకూడిన వాటర్ బాటిల్స్‌ను డా. కాదా వెంకటరమణ చేతులమీదుగా పిల్లలకు పంపిణీచేసారు. క్లబ్ అధ్యక్షులు డా. సతీష్ మాట్లాడుతూ ఆడపిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఇల్లు మరియు సమాజం క్షేమంగా ఉంటుందని ఏ మాత్రం లోపంజరిగిన అనేక సమస్యలతో పేరెంట్స్ ఇబ్బంది పడడడమేకాక చదువులోను వెనుకపడే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. మంచి నీటిని సేవించడం ఆరోగ్యంగా ఎంతో శ్రేయస్కరమని సవివరంగా వివరించారు.

కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అజయ్ రెడ్డి, కోశాధికారి మాచారెడ్డి, నెక్కంటి శ్రీనివాస్, హ్యాపీస్కూల్స్ ప్రాజెక్టు చైర్మన్ చిరంజీవిరెడ్డి, నేతి నాగేశ్వరరావు, పద్దరాజు, కోటగిరి నాని, విక్రమ్. వైఎస్ఆర్, పరశురామ్‌తోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవి ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు అందరికి వాటర్ బాటిల్స్‌ను అందజేసారు.



*వ్యాపార నావికాదళంలో పని చేసే శ్రీకాకుళంవాసి బగ్గు రమణకు ఈజిప్తులో తప్పుడు కేసులో మరణ శిక్ష విధించబడింది. అతను పని చేసే సంస్థ ఏమాత్రం సహాయం చేయడానికి నిరాకరించింది. విదేశాంగ మంత్రి జైశంకర్ కేసు వివరాలు వివరించి తక్షణమే చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సరప్పంచిన కింజరాపు రామ్మోహన్‌నాయుడు, తదితరులు తీసుకోవలసిందిగా కోరాము.*

# ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి





విశాఖపట్నం జిల్లా పెందుర్తి: పెందుర్తి మహిళా ప్రగతి కేంద్రం వద్ద బిఆర్‌టిఎస్ రోడ్డు దాటుతున్న చినముషిడివాడ గ్రామానికి చెందిన' ముద్దాడ శ్రీనివాస రావు ఢీకొన్న ద్విచక్ర వాహనం. ప్రమాదంలో' తీవ్రంగా గాయపడి' మృతిచెందిన శ్రీనివాస రావు. టూ వీలర్ పై ప్రయాణిస్తున్న' ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు. క్షతగాత్రులను చికిత్స కోసం కేజీహెచ్‌కు తరలింపు వీరిద్దరి పరిస్థితి ఆందోళనకరం.

# అరబిందో కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాఖపట్నం: అరబిందో కార్మికుల చార్టర్ ఆఫ్ డిమాండ్స్ పరిష్కరించకుండా,యూనియన్ లేకుండా చేయడానికి అరబిందో యాజమాన్యం అనేక తప్పుడు పద్ధతులకు పాల్పడుతుందని అరబిందో యాజమాన్యం ఆటలు కార్మికులు సాగవనివ్వరని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లా పైడిభీమవరం వద్ద గల అరబిందో ఫార్మా పరిశ్రమ కార్మికుల చార్టర్ ఆఫ్ డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని, పెరిగిన ధరలకనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని, అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (విశాఖపట్నం) కార్యాలయం వద్ద అరబిందో కార్మికులు చేపట్టిన ''న్యాయదీక్ష''ను సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా సిహెచ్.నరసింగరావు మాట్లాడుతూ అరబిందో కార్మికుల చార్టర్ ఆఫ్ డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్, విశాఖపట్నం వారి (అక్కయ్యపాలెం) కార్యాలయం వద్ద అరబిందో ఫార్మా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో న్యాయదీక్ష జరిగింది.ఈ సందర్భంగా నర్సింగరావు గారు మాట్లాడుతూ జేసీయల్ గారు వేసిన సంయుక్త సమావేశాలకు అరబిందో యాజమాన్యం గైర్హాజరు అవుతూ కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ గారి ఆదేశాలను ధిక్కరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ అధికారులు ఆదేశాలంటే లెక్కలేదన్న అహంకారంతో విర్ర వీగుతుందని దీనికి కార్మికులు తొందరలోనేక సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇది సరైన పద్ధతి కాదని యూనియన్ తో వెంటనే చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత యాజమాన్యం పై ఉందని అన్నారు.

18నెలలు గా చార్టర్ ఆఫ్ డిమాండ్లు పరిష్కరించకుండా అరబిందో యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తుందని విమర్శించారు.గత 16 సంవత్సరాలుగా ఒకచోట పనిచేస్తున్న వేర్ హౌస్ కార్మికులను తెలియని కొత్త పని ప్రదేశాలకు పంపించి వేధింపులకు గురి చేస్తుందని అన్నారు. ప్రొడక్షన్ బ్లాక్ లలో కార్మికుల సంఖ్య తగ్గించి కార్మికులపై పనిభారం పెంచేస్తున్నారని దీని వలన ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. అరబిందోలో పని చేస్తూ కాన్సర్ బారిన పడిన కార్మికుల కుటుంబాలకు యాజమాన్యం ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం అక్రమంగా తొలగించిన యూనియన్ నాయకులు జె. శ్యామలరావును వెంటనే విధుల్లోకి తీసుకోవాలని యాజమాన్యాన్ని ఆదేశించినా నేటికీ విధుల్లోకి తీసుకోకుండా యాజమాన్యం అధికారుల ఆదేశాలను ధిక్కరిస్తుందని విమర్శించారు.

# భగవద్గీతయే మానవ మనుగడకు ప్రామాణికం

- కర్మచేయుటయే మన వంతు.. ఫలితం పరమాత్మది.. - బ్రహ్మకుమారీస్ సేవలు మరింత విస్తృతం కావాలి - విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారు



సీతమ్మధార : భక్తిమార్గం.. జ్ఞానయోగం.. భగవద్గీతతోనే ఆధ్యాత్మిక భక్తిమార్గం లభిస్తుందని శ్రీ కృష్ణపరమాత్మ ప్రబోధించినటువంటి భగవద్గీత ప్రభోదనము ద్వారానే ఈ ప్రకృతిలో మానవుని మనుగడ, జీవనం సజావుగా సాగిపోతోంది. కావున, 'గీత'ను పఠించి, గౌరవించాలని, దీనిని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవలని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారు అనుగ్రహభాషణం చేశారు.

గురువారం సీతమ్మధార దరి టిపిటి కాలనీలో బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, విశాఖ హెచ్‌బి. కాలనీ బ్రాంచి పీఠాన్ని సందర్శించారు. బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో పవిత్ర కార్తీకమాసోత్సవములను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, రాజయోగిని బి. రామేశ్వరీ అక్కయ్య, సత్యవతి అక్కయ్యలు శ్రీచరణులకు స్వాగతం పలికి స్వామి వారు ఆశీస్సులు పొందారు. స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ చిన్నారులు ఆధ్యాత్మిక నృత్యాలు చేసి ఆహూతులను అలరించారు. ఈ చిన్నారులకు మహాస్వామి వారు తన ఆశీస్సులు అందజేశారు. అనంతరం మహాస్వామి వారు మాట్లాడుతూ సృష్టిలో అన్ని జీవులకన్నా మానవజన్మ ఎంతో ఉత్కృష్టమైనదని, అటువంటి మానవులు తన పని తాను చేస్తూ ఎదుటి వారికి సహాయం చేస్తూ దైవంపట్ల కృతజ్ఞతాభావంతోనే బతకాలని





మహాస్వామి వారు అన్నారు. అనంతరం కాలనీలో ఉన్న శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయ ప్రతినిధులు, విఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, విశాఖ శ్రీ శారదా పీఠ ట్రస్టీ రొబ్బి శ్రీనివాస్ (నివాస్), ప్రముఖ సంఘ సేవకురాలు దువ్వాడ లక్ష్మి భార్గవి, రచయిత, ఆర్ మణిభూషన్ కుమార్, విజెఎఫ్ అద్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, స్కూల్ ఆఫ్ థియేటర్స్ ఆర్ట్స్ ప్రతినిధి నాగరాజు పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యానాంలో సీఎం జగన్‌కు ఘనస్వాగతం



రోడ్లవెంబడి బారులు తీరిన జనం

పుదుచ్చేరి ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడికి పరామర్శ

సూర్యనారాయణ విగ్రహానికి ఘన నివాళులు

మంత్రి స్వగృహంలోనే భోజనం

గంటకు పైగా గడిపిన సీఎం

రహదారుల్లో విస్తృతస్థాయిలో భద్రతా ఏర్పాట్లు

యానాం : ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా కేంద్రపాలిత ప్రాంతం యానాం వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఘనస్వాగతం లభించింది. ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని కొమానపల్లిలో ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన మత్స్యకార భరోసా కార్యక్రమంలో పాల్గొని అక్కడ నుంచి గాడిలంక హెలిపాడ్ చేరుకుని హెలికాప్టర్లో యానాంలోని రాజీవ్ గాంధీ బీచ్‌లోని ఎన్‌సి హెలిపాడ్‌కు మధ్యాహ్నం చేరుకున్న సీఎం జగన్మోహన్‌కు స్థానికులు సాదరంగా ఆహ్వానించారు.

అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన మంత్రి మల్లాడి తండ్రి సూర్యనారాయణ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



అనంతరం మంత్రి మల్లాడి స్వగృహంలో మధాహ్న భోజనం ముగించుకుని మంత్రి మల్లాడి కృష్ణారావు, తదితర మంత్రులుతో ఆయన సుమారు ఒక గంట 18 నిమిషాలపాటు గడిపారు. అనంతరం మధ్యాహ్నం బయలుదేరి స్థానిక రాజీవ్ రివర్ బీచ్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు చేరుకుని అక్కడ నుంచి హెలికాప్టర్‌లో తాడేపల్లికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కన్నబాబు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, టిటిడి దేవస్థానం చైర్మెన్ వైవి సుబ్బారెడ్డి, ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్ కుమార్, ఎంపి వంగా గీతావిశ్వనాధ్, కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, చెల్లిబోయిన వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



### రోడ్లవెంబడి జనం సందడి... జైజగన్ అంటూ నినాదాలు...

యానాం చేరుకున్న సిఎం జగన్మోహన్ రెడ్డికి ఘనస్వాగతం చెప్పేందుకు ఆయన కారులో ప్రయాణించే దారుల్లో జనం తండోపతండాలుగా నిలబడి జైజగన్ అంటూ నినాదాలు చేశారు. ముఖ్యంగా బాలయోగి కోలనీ ప్రజలు ఫెర్రీ రహదారిలో వేలాదిగా నిలబడి చేతులు ఊపుతూ కేరింతలు కొట్టారు. సిఎం జగన్మోహన్ రెడ్డి సైతం కారు అద్దాల నుంచి వారికి రెండుచేతుల జోడించి అభివాదం చేశారు . విస్తృతబందోబస్తు ఏర్పాటు చేశారు.

## సింహాద్రి అప్పన్న సేవలో బోకం శ్రీనివాస్ రూ. 25 లక్షల విలువగల స్వర్ణ తులసీదళాల బహూకరణ



సింహాచలం : ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకుడు, ఆధ్యాత్మిక వేత్త బోకం శ్రీనివాస్ ( నెంబర్-9 శ్రీనివాస్ ) స్వీయ నిధులతో తన ధర్మపత్ని పుట్టినరోజు సందర్భంగా సింహాచలం శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మి నారసింహ స్వామి వారికి 25 లక్షల రూపాయలు విలువగల 50 స్వర్ణ (బంగారు) తులసీ దళాలను తన కుటుంబ సభ్యులతో కలసి దేవస్థానం ఈవో యం. వెంకటేశ్వరరావు, ఏఈవో పీ. రామారావు, స్థానాచార్యులు టీ పీ రాజగోపాల్‌కు అందజేశారు.

ముందుగా సింహగిరికి చేరుకున్న దాత బోకం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు, అర్చక స్వాములు మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. స్వర్ణ తులసీ దళాలతో బేడా మండపానికి ప్రదక్షణ గావించి స్వామివారి అంతరాలయంలో స్వర్ణ తులసీ దళాలు స్వామి చెంత ఉంచి ప్రత్యేక అర్చనలు జరిపారు. దాత కుటుంబ సభ్యుల గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు, కప్పస్తంభ ఆలింగనం అనంతరం వైదికులు ఆశీర్వచనాలు పలుకగా ఆలయ ఈఓ యం. వెంకటేశ్వరరావు దుశ్సాలువతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను బోకం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు. విశాఖపట్నం జిల్లా సబ్బవరం మండలం, తవ్వవానిపాలెం గ్రామానికి చెందిన బోకం శ్రీనివాస్ గ్రేటర్ విశాఖ 38వ వార్డు మురళీ నగర్‌లో నివాసముంటున్నారు. బోకం శ్రీనివాస్ గడచిన దశాబ్దకాలం నుంచి ఎన్నో స్వచ్ఛంద సంస్థలకు, ఆశ్రమాలకు గుప్త దానాలు చేస్తున్నారు.

బోకం శ్రీనివాస్ విశాఖపట్నం జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల్లో కూడా ఎన్నో దేవాలయల నూతన నిర్మాణం కొరకు మరియు పురాతన దేవాలయల పునరుద్ధరణ కొరకు నిధులు ఇస్తూ ప్రచారానికి (పబ్లిసిటీకి) దూరంగా ఉంటూ తన ఆధ్యాత్మికతను నిరూపించుకుంటున్నారు. గతంలో కుడా శ్రీ సింహాచల వరాహ లక్ష్మి నారసింహస్వామి వారి నిత్యాన్నదానానికి 10, లక్షలు రూపా యలు విరాళం అందజేశారు,

అలాగే స్వామివారి కళ్యాణం కోసం పెద్దశేషు వాహనం బహుకరించారు. అలాగే నిత్యం వీధులలో, గ్రామా లలో జరిగే వివిధ పండగలకు భారీ సంఖ్యలో భక్తులకు తన వంతుగా ఉచితంగా అన్నదానలు చేస్తు యువతలో ఆధ్యాత్మిక శక్తిని కలిగిస్తూ హిందూ ధర్మ పరిరక్షణలో భాగస్వాములవుతున్నారు.





## మత్స్యకార సంక్షేమమే ధ్యేయం

రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి



న్యూ ఢిల్లీ : ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం గురువారం న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ మత్స్యకార యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గత ప్రభుత్వాలు ఎన్నడూ చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మత్స్యకార దినోత్సవాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు మత్స్యకారు సంక్షేమమే ధ్యేయంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా మత్స్యకార భరోసా కార్యక్రమం ఏర్పాటు చేసి వేట విరామ సమయంలో ఇచ్చే నాలుగు వేల రూపాయలు 10 వేల రూపాయలకు పెంచుతూ, అందరికీ వారి అకౌంట్లో డబ్బులు పడేవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని, అదేవిధంగా మత్స్యకారులకు ఇచ్చే డీజిల్ సబ్సిడీని ఆరు నుంచి తొమ్మిది రూపాయలకు పెంచుతూ, డీజిల్ సబ్సిడీ డబ్బులు కూడా యజమానులు అకౌంట్లో జమ అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఎవరైనా మత్స్యకారులు వేట సాగించే సమయంలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి పది లక్షల రూపాయల ఎక్స్రేషియా వెంటనే అందించే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు మత్స్యకారుల కోసం చేపడుతుందని ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఎంపీలు మిథున్ రెడ్డి డాక్టర్ సంజీవ్ కుమార్ గారు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డికి కీలక బాధ్యతలు?

హైదరాబాద్: కాంగ్రెస్ నేత, మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి పార్టీ హైకమాండ్ నుంచి పిలుపు వచ్చిందని సమాచారం. సోనియాగాంధీ కిరణ్ కుమార్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిసింది. ఏపీసీసీ అధ్యక్షుడిగా కిరణ్‌కుమార్‌రెడ్డిని నియమించే అవకాశం ఉంది. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ ఉమెన్‌చాందీ కిరణ్ పేరును ప్రతిపాదించారు. సోనియాగాంధీ పిలుపుతో కిరణ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి బయల్దేరినట్లు సమాచారం.

## ధర్మాడి సత్యంకు ఘనసన్మానం

తూర్పు గోదావరి: కచ్చులురు వద్ద ప్రమాదానికి గురైన బోటును వెలిసి తీసిన ధర్మాడి సత్యంను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సన్మానించారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా గురువారం తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలో వైఎస్సార్ మత్స్యకార భరోసా పథకాన్ని సీఎం జగన్ ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన సత్యం, ఆయన బృందానికి సీఎం వేదికపైకి సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. బోటు వెలికి తీసినందుకు సీఎం అభినందించారు. కాగా సత్యం బృందాన్ని ఇదివరకే రాష్ట్ర ప్రభుత్వం సత్కరించిన విషయం తెలిసిందే.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com